




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 13 | ది. 8-3-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-




అలీప్ ఆర్గనైజేషన్ విజయవాడలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు -విజయవాడ,మార్చి 7 (వార్తాప్రభ) :

## ఉద్యోగులు బకాయిల కోసం తిరగాల్సిన పనిలేదు

- పదివేల కోట్ల పెండింగ్ బిల్స్ క్లియర్ చేశాం
- మిగిలిన పెండింగ్ బిల్స్ త్వరితగతిని చెల్లిస్తాం
- ఉద్యోగుల జేఏసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,మార్చి 7 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ఉద్యోగులు వారి బకాయిల కోసం తిరగాల్సిన పనిలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పదివేల కోట్ల బకాయిలను చెల్లించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సచివాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా పనిచేసిన ఉద్యోగులు దాచుకున్న డబ్బు కోసం పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను అర్థం చేసుకొని ఒక నిర్ణయం తీసుకున్నామన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఐదు వేల కోట్ల బిల్స్ పెండింగ్లో పెట్టి వెళ్లిందని, గత 14 నెలల కాలంలో కొంత బకాయిలు జమ అయ్యాయని వివరించారు. పాత, కొత్త పెండింగ్ బిల్స్ 10,000 కోట్లు తమ ప్రభుత్వం క్లియర్ చేసిందని తెలిపారు. మరో ఎనిమిది వేల కోట్ల బకాయిలు మిగిలి ఉన్నాయి అని వివరించారు. రానున్న ఏప్రిల్ నుంచి ప్రాధాన్యత క్రమంలో ప్రతినెల 500 నుంచి 600 కోట్ల వరకు ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్స్ క్లియర్ చేస్తామన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారి సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు నెలలో ఏ తేదీలో జీతాలు పడతాయో అర్థం కాని పరిస్థితి ఉండేదని వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల క్రమం తప్పకుండా ఒకటో తారీఖున జీతభత్యాలు చెల్లిస్తున్నామని, రాష్ట్రంలో దాదాపు 13 లక్షల మంది (ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్) సిబ్బంది ఉన్నారని తెలిపారు. కేవలం రిటైర్మెంట్ బెనిఫిట్స్, మెడికల్ తదితర బిల్లును మాత్రమే పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. వీటిని సాధ్యమైనంత త్వరలో క్లియర్ చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల అర్థికేతర సమస్యలు పరిష్కరించడానికి వివిధ క్యాబినెట్ సభ్యులు ఉన్నాయని ఆ సమస్యలు కూడా త్వరలో పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని వివరించారు. తమది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ నాన్ గెజిటెడ్, గెజిటెడ్, వివిధ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలు, మున్సిపల్, వైద్య ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాల పునఃవ్యవస్థీకరణపై ఎలాంటి ప్రతిపాదన లేదు

- పరిశీలనలో అద్దంకి, మడకశిర రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు
- కొత్త జిల్లాల ఏర్పాటును గందరగోళంగా మార్చిన వైసీపీ ప్రభుత్వం
- శాసనమండలిలో రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి,మార్చి 7 (వార్తాప్రభ) :** ప్రస్తుతానికి జిల్లాల పున:వ్యవస్థీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వద్ద గానీ, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ పరిశీలనలో గానీ ఎటువంటి ప్రతిపాదనలు లేవని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కొత్తగా రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి రెండు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయన్నారు. బాపట్ల జిల్లాలోని బాపట్ల, చీరాల, రేపల్లె మూడు రెవెన్యూ డివిజన్లను సవరించి అద్దంకి కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఆ జిల్లా కలెక్టర్ నుండి ప్రతిపాదన వచ్చిందన్నారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లా లోని మడకశిరను రెవెన్యూ డివిజన్ గా మార్చాలంటూ ఆ జిల్లా కలెక్టర్ నుండి కూడా నివేదిక వచ్చిందని చెప్పారు. ఈ రెండు డివిజన్ల ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం పరిశిలీస్తుందని తెలిపారు. కాగా ఎమ్మిగనూరు, ఉదయగిరి కేంద్రాలను కూడా రెవెన్యూ డివిజన్లుగా మార్చాలని స్థానిక శాసనసభ్యుల నుండి ప్రతిపాదనలు వచ్చాయన్నారు. శుక్రవారం నాడు శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో జిల్లాల పున:వ్యవస్థీకరణపై సభ్యులడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జిల్లాల విభజనను అస్తవ్యస్తంగా చేశారన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా నిర్ణయాలు జరిగిన కారణంగానే.....చాలా చోట్ల నిరసనలు జరిగాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్రంలో అనేక ప్రజా సమస్యలతో పాటు ఉద్యోగుల ఆందోళన, పీఆర్సీ అంశాలను పక్కదారి పట్టించేందుకే జగన్ రెడ్డి జిల్లాల విభజనను తెరపైకి తీసుకువచ్చారన్నారు. కనీసం కేబినెట్ లో కూడా సమగ్రంగా చర్చించకుండా....రాత్రికి రాత్రి నోటిఫికేషన్ విడుదల చెయ్యాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. అశాస్త్రీయంగా చేసిన కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రాంతాల మధ్య విభేదాలు తలెత్తే పరిస్థితి తెచ్చారన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు పలు చోట్ల గందరగోళంగా తయారయ్యాయని, భౌగోళికం గానూ ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. సంబంధంలేని ప్రాంతానికి మన్యెం జిల్లా పేరుపెట్టడం, విజయవాడలో కలిసి ఉన్న ప్రాంతాలను మచిలీపట్నంలో కలపడం, రాజంపేట లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని జిల్లాకు అన్నమయ్య పేరు పెట్టినా.. జిల్లా కేంద్రంగా రాయచోటిని ప్రతిపాదించడం వంటి అనేక గందరగోళాలు చోటు చేసుకున్నాయన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం నియోజకవర్గాలను, డివిజన్లు, మండలాలను ఇష్టానుసారంగా మార్చేశారన్నారు. 2022లోనే కొత్త జిల్లాలపై నిర్ణయం తీసుకున్నప్పటికీ జగన్ రెడ్డి గద్దె దిగేంత వరకు కూడా కొత్త జిల్లా కేంద్రాలను కుర్చీ,బల్లలు లేకుండానే నడిపారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లాల్లో మౌళిక సదుపాయలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాల ఏర్పాటు సమయంలో పారదర్శకంగా, సమగ్రంగా వ్యవహరించకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఉద్యమాలు చెలరేగాయన్నారు. ముఖ్యంగా కొనసీమ జిల్లా పేరు మార్పుపై ఆ జిల్లా అంతటా పెచ్చరిల్లిన ఉద్యమం హింసాత్మకంగా మారిందన్నారు. నాలుగు రోజుల నుండి ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపినా పరిస్థితిని అంచనా వేసి హింస చెలరేగకుండా ఆపడంలో అప్పటి జగన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.

## జోగులాంబ ఆలయ అభివృద్ధికి ప్రణాళిక

- తక్షణ పనుల కోసం కమిటీ ఏర్పాటు
- ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో సమీక్ష
- పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం చైర్మన్ చిన్నారెడ్డి, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ తదితరులు



**హైదరాబాద్,మార్చి 7 (వార్తాప్రభ) :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి ముందుకు సాగాలని, తక్షణ పనుల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఎండోమెంట్స్ శాఖ ఉన్నత స్థాయి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ప్రజా భవన్ లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, ఎండోమెంట్స్ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్, ఆగమా శాస్త్ర పండితులు గోవింద హరి, తదితరులు పాల్గొన్నారు. జోగులాంబ ఆలయ సమగ్ర అభివృద్ధికి తాత్కాలిక పనులు, దీర్ఘ కాలిక పనుల జాబితాను సిద్ధం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈనెల 20 వ తేదీ నాటికి తాత్కాలిక, తక్షణ పనులను ఎంపిక చేసి నివేదిక అందజేయాలని కమిటీకి కాల పరిమితిని నిర్ణయించారు. తాత్కాలిక పనులలో భాగంగా ఆలయ ప్రాంగణంలో లైటింగ్, పార్కింగ్, ఆలయ చరిత్రతో ప్రచార బోర్డులు పెట్టాలని, అందుకు బస్సు స్టాండ్స్, రైల్వే స్టేషన్స్, ముఖ్య ప్రదేశాలను ఎంపిక చేయాలని నిర్ణయించారు. దీర్ఘ కాలిక పనులలో బోటింగ్, టూరిజం అభివృద్ధి, అతిథి గృహాల నిర్మాణాలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఆర్చిల ఏర్పాటు వంటి పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి పలు సూచనలు చేశారు. అత్యంత ప్రాధాన్యతతో పనులు చేపట్టాలని, లక్ష్యం మేరకు ముందుకు సాగాలని చిన్నారెడ్డి అన్నారు. ఈ సమావేశంలో సూర్యనారాయణ మూర్తి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. ఎండోమెంట్స్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ, ఆలయ అదుకారులు పాల్గొన్నారు.


## తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌ల బదిలీలు




**హైదరాబాద్,మార్చి 7 (వార్తాప్రభ) :** తెలంగాణలో 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీలు, ఇద్దరు డీఐజీలు, ఇద్దరు నాన్ కేడర్ ఎస్పీలు ఉన్నారు. మిగిలిన 14 మంది ఎస్పీలకు స్థాన చలనం కల్పించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా ఆయనకు అదనపు బాధ్యతలు సీఐడీ ఐజీగా ఎం.శ్రీనివాసులు వరంగల్ సీపీగా సన్‌ప్రీత్ సింగ్ నిజామాబాద్ సీపీగా సాయి చైతన్య రామగుండం సీపీగా అంబర్ కిషోర్ ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధుశర్మ భువనగిరి డీసీపీగా ఆకాంక్ష యాదవ్ మహిళ భద్రతా విభాగం ఎస్పీగా చేతన నార్కొటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్ కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్ రాజన్న సిరిసిల్ల ఎస్పీగా జీఎం బాబా సాహెబ్ వరంగల్ డీసీపీగా అంకిత్ కుమార్ మంచిర్యాల డీసీపీగా ఎ.భాస్కర్ సూర్యాపేట ఎస్పీగా కె.నర్సింహ హైదరాబాద్ సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లి ఎస్ఐబీ ఎస్పీగా సాయి శేఖర్ పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్ సీఐడీ ఎస్పీగా రవీందర్

## టాటా రెన్యువబుల్ ఎనర్జీతో ఎపి ప్రభుత్వం కీలక ఒప్పందం

- రూ.49వేల కోట్ల పెట్టుబడులు
- అయిదేళ్లలో 10లక్షలకోట్ల పెట్టుబడులు లక్ష్యం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ ఒప్పందం



**అమరావతి,మార్చి 7 (వార్తాప్రభ) :** భారతదేశ పునరుత్పాదక ఇంధన రంగంలో పేరెన్నికగన్న టాటా పవర్ అనుబంధ సంస్థ టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (TPREL) రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి సహకారం, కొత్త అవకాశాలను అన్వేషణకు ఎపి ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం (MOU) కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో టాటా రెన్యువబుల్ ఎనర్జీ, ఎపి ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఇది రాష్ట్ర పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో కీలకమైన అడుగు. ఈ ఒప్పందం ప్రకారం టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (TPREL), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా 7 గిగావాట్ల (7వేల మెగావాట్లు) పునరుత్పాదక ఇంధన (RE) అభివృద్ధి అవకాశాలను అన్వేషిస్తాయి. సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ ఒప్పందం ద్వారా సుమారు 49వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు వస్తాయి. దీంతో రాష్ట్రంలో అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడుల్లో టాటా రెన్యువబుల్ ఎనర్జీ అగ్రస్థానంలో నిలవనుంది. ఈ ఒప్పందం ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు దోహదపడటమే కాకుండా ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందిస్తుంది. యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తూ వారి జీవనోపాధికి మద్దతు ఇస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ICE) పాలసీలో భాగంగా టాటా రెన్యువబుల్ కు ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలను చేరుకునేందుకు ట్రాన్సఫర్మేషన్ ను వేగవంతం చేయాలన్న సిఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో ఇదొక ఒక మైలురాయిగా నిలుస్తుంది. రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో 10లక్షల కోట్ల పెట్టబడులు, 160 గిగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో రెన్యూవబుల్ ప్రాజెక్టులు ఏర్పాటు కావాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ లో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ భాగస్వామ్యం కావడాన్ని స్వాగతిస్తున్నాం. టాటా గ్రూప్, ఎపి ప్రభుత్వం నడుమ దీర్ఘకాలిక సంబంధాన్ని ఈ ఒప్పందం బలోపేతం చేస్తుంది. పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రానికి దీర్ఘకాలిక ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలను ఎంఓయు దోహదపడుతుంది.

## బీఎడ్ పేపర్ లీక్... పరీక్ష రద్దు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

**అమరావతి,మార్చి 7 (వార్తాప్రభ) :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షా పత్రం లీకేజి అంశాన్ని ప్రభుత్వం సీరియస్ గా పరిగణిస్తోంది. నేటి మధ్యాహ్నం 2 గంటలకు జరగాల్సిన ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్?మెంట్ పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రం నిర్ణీత సమయానికి అరగంట ముందే లీక్ కావడం తీవ్ర కలకలం రేపింది. దీనిపై విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కొన్ని గంటల వ్యవధిలోనే స్పందించారు. పేపర్ లీక్ పై విచారణ నిర్వహించాల్సిందిగా ఉన్నత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్షను రద్దు చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. ఇటువంటి సంఘటనలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యాశాఖ అధికారులకు నిర్దేశించారు.


## మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మగువ

- మహిళా మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్
- మాతృత్వం, వీరత్వం, దాతృత్వం వంటి నవరసాలను పోషించగలిగే ఏకైక ప్రాణి ఈ ప్రపంచంలో కేవలం స్త్రీ మాత్రమే అని కీర్తించిన మంత్రి దుర్గేష్
- త్యాగంలో, అనురాగంలో తరగని పెన్నిధి మగువ అంటూ అభివర్ణన



**అమరావతి,మార్చి 7 (వార్తాప్రభ) :** మార్చి 8,అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మణులకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తోందని జర్మనీ పర్యటనలో ఉన్న మంత్రి దుర్గేష్ ఈ మేరకు ప్రకటనలో పేర్కొన్నారు. మహిళామూర్తులకు పురుషులందరూ దన్నుగా నిలవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. మాతృత్వం, వీరత్వం, దాతృత్వం వంటి నవరసాలను పోషించగలిగే ఏకైక ప్రాణి ఈ ప్రపంచంలో కేవలం స్త్రీ మాత్రమే అని కీర్తించారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మగువ.. త్యాగంలో, అనురాగంలో తరగని పెన్నిధి మగువ అంటూ అభివర్ణించారు. స్వాతంత్రోద్యమ సమయంలో మొట్టమొదటగా కత్తిపట్టిన వీరనారి ఝాన్సీలక్ష్మీబాయి దగ్గర్నుంచి నేటి చెడు మీద పోరాటం చేస్తున్న ప్రస్తుత ప్రజా ప్రతినిధుల వరకు ఎందరో మహిళామణులు విస్తృతంగా సేవలంది స్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో మహిళా హక్కులు హరించబడ్డాయని, మహిళాశక్తి సన్నగిల్లిపోయిందని విమర్శించారు. ప్రపంచంలోని ప్రతి విజయవంతమైన సమాజం వెనుక బలమైన సాధికారత కలిగిన మహిళ ఉంటుందన్నారు. తల్లిగా,సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలో మగవాడిని నడిపించేది మహిళ అని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. స్త్రీని గౌరవిద్దాం .. ఆమెకు సంరక్షణ గా ఉందామని సమాజానికి మంత్రి కందుల దుర్గేష్ సూచించారు..

## ఎంఎల్సీ స్థానానికి కూటమి తొలి అభ్యర్థిగా కొణిదెల నాగబాబు నామినేషన్ దాఖలు



**అమరావతి,మార్చి 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యుల కోటాలో ప్రకటించబడిన ఐదు శాసన మండలి సభ్యుల ఎన్నికకు కూటమి తొలి అభ్యర్థిగా కొణిదెల నాగబాబు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్ర శాసన సభ భవనంలో రిటర్నింగ్ అధికారి మరియు రాష్ట్ర శాసన మండలి ఉప కార్యదర్శి ఆర్. వనితా రాణికి నామినేషన్ పత్రాలనుఅందజేశారు. ఎం.ఎల్.సి. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన ఆయనతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మరియు శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. కొణిదెల నాగబాబు తన నామినేషన్ పత్రంతో పాటు 'బి' ఫార్మ్, అఫడవిట్, సెక్యూరిటీ డిపాజిట్ తదితర పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ఆ నావినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన పిదప భారత సంవిధానపు 173 (ఎ) పరచ్ఛేదము ప్రకారం ఆయనచే ప్రతిజ్ఞ చేయించారు. సహాయ రిటర్నింగ్ అధికారులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసన సభ సహాయ కార్యదర్శులు ఆర్. శ్రీనివాసరావు మరియు ఎం. ఈశ్వరరావు నావినేషన్ తదితర పత్రాల పరిశీనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు.


## MISSING OF INTERMEDIATE TRANSFER CERTIFICATE

I Isaac Raj Gandrala, S/o. Mathew, Aged 28 years, Azaraiahpeta, Nuzvid, Eluru Dist has been intimate to Public missing of my Intermediate Origional Transfer Certificate wide No, 2185, Admission no.8001 issued by Flaiz Memorial Higher Secondary School, Narsapur to take xerox at Pedda Gandhi Bomma Centre, Nuzvid. So, I have been searched around the place. But it was not found. Hence I Issued Complaint No. MLD 012500504902 Dt.20-02-2025 to Nuzvid Town P.S. The Station House officer, Nuzvid Town P.S. Issued Letter to me we are not found T.C. So, I Request to Flaiz Memorial Higher Secondary School Authority, Narsapur to Issue of my Intermediate Duplicate T.C. wide No.2185 as early as possible

**Isaac Raj Gandrala**
**S/o. Mathew, Azaraiahpeta.**
**Nuzvid, Eluru Dist**


## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి- నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి





**విజయవాడ పశ్చిమ,మార్చి 7 (వార్తాప్రభ) :** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం అసోసియేషన్ హాల్లో నగర రాయన భాగ్యలక్ష్మి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మినిస్ట్రీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు నిర్వహించిన మహిళా కార్మికుల సన్మాన కార్యక్రమానిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ ఒక స్ఫూర్తిగా నిలవాలని ఉద్యోగం చేసే ప్రతి ఒక్క మహిళలు స్ఫూర్తిదాయకమని, అన్నారు. మహిళలు ముందు ఉండాలంటే కచ్చితంగా కుటుంబ సభ్యుల సహకారం ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఫ్లోర్ లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ మహిళలను ఎక్కడైతే పూజిస్తారో ఆ ప్రాంతం దేవాలయం తో సమానమని, మహిళలందరూ అభివృద్ధి చెందాలి అన్నారు. మహిళా కార్మికుల సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులు 150 మహిళా కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంటింగ్ ఇంజనీర్ ప్రాజెక్ట్ పి సత్య కుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ రజియా షబీన, మినిస్టరియల్ అండ్ అల్. ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాంబాబు, సెక్రటరీ చలం, సిబంది పాల్గొన్నారు.

# జన ఔషధీలతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ



**కాకినాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ నిమిత్తం ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ కేంద్రం ఆధ్వర్యంలో నడిచే జన ఔషధ (జనరిక్) మందుల దుకాణాలలో విక్రయించే మందులు ఎంతగానో ఉప పడతాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కాకినాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జన ఔషధ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి జనరిక్ ప్రయోజనాలను హాజరైన రోగులకు, నర్సింగ్ విద్యార్థులకు, సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ జన ఔషధ మందుల దుకాణాలలో ఉన్న మందులు తక్కువ ఖర్చుతోనే లభిస్తాయన్నారు. కేంద్రం ఆరోగ్య రంగంలో ఖర్చు తగ్గించడం కోసం దేశీయంగా ఉత్పత్తి అయ్యే ఔషధాల వినియోగాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఫార్మసీ డిగ్రీ చదువుకున్న విద్యార్థులకు జనరిక్ మందుల దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు కేంద్రం ఒక పథకాన్ని ప్రవేశపెట్టిందని దాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఈ దుకాణం ఏర్పాటుకు కేంద్రం ఐదు లక్షలు ఇస్తుందని ఎస్సీ, ఎస్టీలకు అయితే మరో రెండు లక్షల అదనంగా ఇస్తుందని ఎంపీ చెప్పారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న జనరిక్ మందుల దుకాణం మరింత విస్తరించాలని ఇంకా దానికి కొంత స్థలం కేటాయిస్తే మరో దుకాణం ఏర్పాటు నిమిత్తం తన ఎంపీ ల్యాండ్స్ ద్వారా నిధులను కేటాయిస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ మాట్లాడుతూ ఆసుపత్రిలోని, ప్రైవేట్ వైద్యులు జనరిక్ మందులను రోగులకు రాయాలని సూచించారు. అప్పుడే జనరిక్ మందులు వినియోగం పెరుగుతుందని చెప్పారు. ఇంగ్లీష్ మందుల మాదిరిగానే జనరిక్ మందులు ఒకే రసాయన పదార్థాలు, మోతాదు, రూపం, ఫలితాలు ఒకేలా పనిచేస్తాయని పద్మశ్రీ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె నరసింహ నాయక్, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్ లావణ్య కుమారిలు జనరిక్ ఔషధ మందుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు ఎంపీఆర్ విఠల్, శ్రీనివాసన్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఎన్ సంధ్యారాణి, సిఎస్ఆర్ఎంఓ ఎన్ రాజకుమారి, ఏఆర్ఎమ్ఓ యండమూరి లావణ్య, జనరిక్ దుకాణ నిర్వాహకుడు నాగిరెడ్డి సూరిబాబు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జనరిక్ మందుల వినియోగాన్ని సూచించే బ్రోచర్లను ఆవిష్కరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...



**కృత్తివెన్ను ,మార్చి 7 (వార్తాప్రభ) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.జగన్ మోహన్ రావు సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జగన్మోహన్ రావు మాట్లాడుతూ స్త్రీలను గౌరవించడం సామాజిక బాధ్యతగా పరిగణించాలని వారిని గౌరవించిన ప్రతి చోట దేవతలు సంచరిస్తారని, పలుకుతూ సమాజంలో విలువైన వ్యక్తిత్వానికి ఉదాహరణ స్త్రీలేనని సోదాహరణగా వివరించారు. కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగా అధినేత హార్ హిమాలిని దేవి, అధ్యాపకులు జుబీదా బేగం, జోష్న , సుజాత,నాగరత్నం లను ప్రిన్సిపాల్ దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులకు వ్యక్తిత్వ,వ్యాసరచన పోటీలు జరిగాయి. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి దేవ జయరాజు కంప్యూటర్ విభాగాధిపతి సత్య రాజేష్, ఆర్థిక శాఖ అధ్యాపకులు చలం ప్రసాద్ తో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదికవి నన్నయ్య కాకినాడ క్యాంపస్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కాకినాడ రూరల్,మార్చి 7 (వార్తాప్రభ) :** ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఎం.ఎస్.ఎన్. క్యాంపస్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.ప్రసన్నశ్రీ కి ప్రిన్సిపాల్ మరియు కార్యక్రమ అధ్యక్షురాలు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమం ప్రారంభోత్సవంగా ఉపకులపతి డా. బి.ఆర్. అంబేద్కర్ ఎం.ఎస్.నాయకర్ విగ్రహాలకు పుష్పమాలలు అర్పించి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె విశ్వవిద్యాలయం అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. క్యాంపస్ అభివృద్ధి,మహిళల హాస్టల్, అంతర్గత రహదారుల విస్తరణ తదితర ప్రాజెక్టులపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అధ్యాపక వర్గానికి విద్యార్థుల హాజరు, తరగతుల క్రమశిక్షణ, విధుల్లో బాధ్యతా యుతమైన పాత్రను గమనించాలని ఉపకులపతి సూచించారు. అలాగే, పరిశోధనపై మరింత దృష్టి పెట్టాలని, ఏ విద్యా సంస్థ విజయానికి అయినా సమయ పరిపాలన కీలకమని వివరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మహిళా అధ్యాపకులు, విద్యార్థినులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. బోధన మరియు బోధనేతర సిబ్బంది మన సంస్థ భవిష్యత్తుకు భద్రత కల్పించే ప్రధాన స్థంభాలని పేర్కొన్నారు. తనను విశ్వవిద్యాలయ ఉపకులపతిగా నియమించి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో డీసీఎంఎస్ తలాష్ ఫెస్ట్ కు సంబంధించిన పోస్టరును ఉపకులపతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఉదయ్ కుమార్, సంయుక్త సంచాలకులు (పశుసంవర్ధక శాఖ) ఆర్.వెంకటేశ్వర్లు, ఎం.దినకర్,ఓఎన్జీసీ జనరల్ మేనేజర్ సునీల్ , సహాయ ప్రిన్సిపాల్ డా. ఎం.పోచయ్య,ఉమెన్స్ సెల్ కో-ఆర్డినేటర్ రాధామాధవి,డా.ఆర్. వెంకటేశ్వర్లు, డా. కొల్లా కృష్ణమూర్తి, బోట్ క్లబ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.దాసరి శ్రీధర్ ,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. యేశ్వంత్ నాయుడు, ఎన్. చైతన్య,డా. జి.ప్రమీల రాణి ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భారతీయ సాంప్రదాయ నృత్యాలు, దింస నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదనంగా,హస్తకళల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## లయన్స్ మహిళా దినోత్సవం



**ఉయ్యూరు,మార్చి 7 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగ శుక్రవారం ఉయ్యూరు ఆర్డీఓ కార్యాలయంలో లయన్స్ జోన్ 1 చైర్ పర్సన్ యం.డి.ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఉయ్యూరు రెవెన్యూ డివిజనల్ అధికారి బి.యస్.హెలా షారోన్ ను సత్కరించి జ్ఞాపికను అందచేశారు.లయన్స్ రీజియన్ చైర్ పర్సన్, ప్రముఖ న్యాయవాది బండి జ్యోతి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్యక్రమంలో జిల్లా కాబినెట్ డిప్యూటీ సెక్రటరి నూకల వెంకటసాంబశివరావు, ,సెక్రటరీ నెల్లి రాంబాబు, ట్రెజరర్ దినవహి ప్రసాద్, లయన్స్ ప్రతినిధులు నల్లా శ్రీనివాస్, వూర కిషోర్ కుమార్,హాసన్ అహ్మద్ పాల్గొన్నారు.స్థానికంగా పలువురు చిరు వ్యాపార,ఉద్యోగ్య సాధారణ మహిళను లయన్స్ క్లబ్ తరుపున మహిళా దినోత్సవం సందర్భంగా సత్కరించి స్వీట్స్ అందచేశారు.

## పి4 సర్వేను విజయవంతం చేయండి.. కమీషనరు శ్రీనివాసరావు

**గుడివాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి4 సర్వేను విజయవంతం చేయండి.. గుడివాడ పురపాలక సంఘం మున్సిపల్ కమీషనరు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వము, జిల్లా కలెక్టరు ఉత్తర్వుల మేరకు ఆర్థిక అభివృద్ధి మరియు పేదరిక నిర్మూలన కొరకు ఈనెల 8వ తేదీ నుండి 18వ తేదీ వరకు 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్) సర్వే చేయుటకు గాను, పట్టణంలోని ఇంటింటికి సచివాలయ సెక్రటరీలు వస్తారని తెలియజేసారు. ఈ క్రమంలో పట్టణ ప్రజలు సహకరించి పి4 సర్వేను విజయవంతం చేయవలసినదిగా మున్సిపల్ కమీషనరు సదరు ప్రకటనలో కోరారు.

# జన ఔషధ కేంద్రాలు ఒక వారం



**అమలాపురం,మార్చి 7 (వార్తాప్రభ) :** ఆర్థిక భారంతో మందులు కొనలేని పరిస్థితులలో ఉన్న పేద వర్గాలకు ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాలు ఒక వరంగా మారాయని ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో ప్రధాన మంత్రి జన ఔషధీ కేంద్రాల 7వ వార్షిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలలో దాదాపు 50 నుంచి 90 శాతం అతి తక్కువ ధరలకే బ్రాండెడ్ మందులతో సమానమైన నాణ్యత కలిగిన మందులు లభిస్తాయన్నారు. అన్ని రకాల జబ్బులకు ఈ కేంద్రాలలో మందులు లభిస్తాయ న్నారు. ఈ కేంద్రాలలో బీపీ, షుగర్, కిడ్నీ,క్యాన్సర్, థైరాయిడ్ ఇతర అనేక రకాలైన జబ్బులకు మందులు లభిస్తాయని తెలిపారు. జన ఔషధీ జనరిక్ షాపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ ప్రాంత ప్రజలు పీఎం జన ఔషధ జనరిక్ షాపులను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవ నాన్ని కొనసాగించాల న్నారు. అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు మాట్లాడుతూ బ్రాండెడ్ మందులు శస్త్ర చికిత్సా వినియోగ వస్తువుల అధిక ధర కారణంగా గ్రామీణ ప్రాంతాల నుండి చాలా మంది ప్రజలు తగిన ఆరోగ్య సంరక్షణ చికిత్సలను పొందలేకపోతున్నారని, ఇలాంటి పరిస్థితులలో నిరుపేదలకు ఈ జన ఔషధీ కేంద్రాలు వారి పాలిట కల్పతరువుగా మారి వైద్య సేవలు సులభంగా పొంద గలుగుతున్నారన్నారు. భారత ప్రభుత్వ ప్రధాన చొరవ, ప్రధాన మంత్రి జన్ ఔషధీ యోజన,సరసమైన అధిక-నాణ్యత ఆరోగ్య సంరక్షణ సేవలను పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లోని వెనుకబడిన వారికి చవకైన ఆరోగ్య సంరక్షణను అందించ డానికి ప్రయత్నిస్తుంద న్నారు.జిల్లా వైద్య అ ఆరోగ్య శాఖ అధికారి ఎం.దుర్గారావు దొర మాట్లాడుతూ అభాగ్యులకు ఆర్థికంగా సహాయం చేసేందుకు ప్రధాన మంత్రి జన్ ఔషధి కేంద్ర యోజన జన్ ఔషధి కేంద్రాలను స్థాపించడం ద్వారా,ప్రజలు తక్కువ ధరలో బ్రాండెడ్ మందులతో సమానంగా ఔషధాలను పొందగలుగుతున్నారని అన్నారు.వార్షికోత్సవం పురస్కరించుకొని ఆసుపత్రిలోని రోగుల వ్యాధి నివారణ ఔషధాలను ఉచితంగా ముఖ్య అతిథులు చేతుల మీదుగా పంపిణీ చేశారు.జిల్లా వ్యాప్తంగా 10 జన ఔషధీ కేంద్రాలు నడు స్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసి హెచ్ఎస్ డాక్టర్ కార్తీక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకరరావు, డ్రగ్ ఇన్స్పెక్టర్ రూపేష్ ,మున్సిపల్ కమిషనర్ రాజు ప్రజా ప్రతినిధులు ఎం. ప్రభాకర్,ఏ.జయలక్ష్మి, పి.ధర్మపాల్ నల్ల చిట్టిబాబు,వలవల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# మామిడిలో ఫ్రూట్ కవర్లు వినియోగం ద్వారా కాయ నాణ్యతగా తయారవుతుంది-సోహైల్ అహ్మద్

- మామిడి రైతులకు ఫ్రూట్ కవర్స్ యొక్క లాభాల గురించి రైతులకు అవగాహన కల్పించిన హెచ్ఓ





**మైలవరం,మార్చి 7 (వార్తాప్రభ) :** మామిడిలో ఫ్రూట్ కవర్స్ (కాయ సంచులు) వినియోగించడం ద్వారా కాయ నాణ్యతగా తయారవుతుందని తద్వారా ఆదాయం పెంపొందించు కోవచ్చునని ఇన్చార్జి ఉద్యాన అధికారి సోహైల్ అహ్మద్ రైతులకు సూచించారు.ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలంలోని మోర్సుమిల్లి, ములకలపంట తదితర గ్రామాలలో హెచ్ఓ శుక్రవారం మామిడి తోటలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు.మామిడిలో ఫ్రూట్ కవర్స్ యొక్క లాభాల గురించి రైతులకు తెలియజేశారు.మామిడికాయ ఎదుగుదల దశలో ఆశించు రకరకాల చీడపీడలు అనగా తామర పురుగు, రాతిమంగు, తేనె మంచి పురుగు వలన మసిమంగు, కాయ మచ్చ తెగులు అలాగే కాయ పక్వ దశలో ఆశించు పండు ఈగ లాంటి సమస్యలను ఫ్రూట్ కవర్స్ ద్వారా నివారించుకొని నాణ్యమైన దిగుబడి మరియు ఆదాయం పొందవచ్చునని రైతులకు సూచించారు. ఫ్రూట్ కవర్స్ వినియోగించిన కాయలకు మార్కెట్లో మంచి ధర అనగా టన్నుకి కనిష్టంగా 50 వేల నుంచి గరిష్టంగా లక్ష రూపాయల వరకు కాయ ధర పలుకుతుందని వివరించారు. ఫ్రూట్ కవర్స్ వినియోగించే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకం కింద ప్రభుత్వం రాయితీలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఒక ఫ్రూట్ కవర్ ధర రెండు రూపాయలు కాగా రాయితీ కింద గరిష్టంగా ఒక రైతుకి ఒక హెక్టారు (2.5 ఎకరాలు) పదివేల కవర్లకు, ఒక కవర్ కి రూపాయి చొప్పున 10వేల రూపాయలు రాయితీ అందించబడుతుందని తెలిపారు.రాయితీ కొరకు రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో సంప్రదించవలసిందిగా ఉద్యాన అధికారి సోహైల్ అహ్మద్ కోరారు.

# యాదవ శ్రేయోభిలాషి, టిడిపి నాయకులు కృష్ణకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

- అఖిల భారత యాదవ మహాసభ జిల్లా జనరల్ సెక్రెటరీ దండుబోయిన నాగేశ్వరావు యాదవ్ డిమాండ్



**మచిలీపట్నం,మార్చి 7 (వార్తాప్రభ) :** - త్వరలో ఖాళీ అవుతున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఇరువురు యాదవులు ఉన్నారని, ఆ స్థానాలు తిరిగి యాదవులకే కేటాయించాలని అఖిల భారత యాదవ మహాసభ కృష్ణా జిల్లా జనరల్ సెక్రెటరీ దండు బోయిన నాగేశ్వరరావు యాదవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో కూటమి పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటులో యాదవులు అత్యధిక శాతం మద్దతు తెలిపారన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం దగ్గరకి వస్తున్న ఇప్పటివరకు కృష్ణ, ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని తెలుగుదేశం పార్టీ యాదవ నాయకులకు తగు ప్రాధాన్యత లభించలేదని అన్నారు. కూటమి పార్టీలు కృష్ణ, ఎన్టీఆర్,గుంటూరు, పల్నాడు జిల్లాలో దుందుభి మోగించేందుకు తన శక్తికి మించి రోండి కృష్ణ యాదవ్ విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల్లో విజయానికి చేకూర్చేందుకు గ్రామ గ్రామాలలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రోండి కృష్ణ యాదవ్ విశేష కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అలోచించి యాదవ సామాజిక కవర్గానికి గతంలో ఉన్న స్థానాలు యాదవులకే చేయడంతో పాటు, అభివృద్ధి రెండు కృష్ణాను కౌన్సిల్ పంపించాలని నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా పనిచేసి అందరి మన్నలను పొందిన రోండి కృష్ణయదవ్ నీ ఏం.ఎల్. సీ.గా ఎంపిక చేస్తే పేద,బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసినట్టు కాగలదని ఆయన పేర్కొన్నారు.

# మహిలో మాణిక్యాలు మహిళలు



**గుంటూరు,మార్చి 7 (వార్తాప్రభ) :** ఎటువంటి స్థితినైనా దైర్యం గా ఎదుర్కొని ముందుకు వెళ్లే విదంగా మహిళలు ఉండాలని, అంతే కాకుండా బాగా చదువుకుని గొప్ప స్థాయిలో అమ్మాయిలు ముందుకెళ్లాలని గుంటూరు జిల్లా ఏ యస్ పి ( క్రైమ్ బ్రాంచ్ ) కె సుప్రజ చెప్పారు. స్థానిక టి జె పి యస్ కళాశాల లో ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల మహిళా విభాగం మరియు రోటరీ క్లబ్ గుంటూరు వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏ యస్ పి (క్రైమ్ బ్రాంచ్ ) కె సుప్రజ , గుంటూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు పి రత్న ప్రియ, గౌరవ అతిధిగా విశ్రాంత తెలుగు అధ్యాపకురాలు (టి జె పి యస్ కళాశాల )డాక్టర్ యమ్ స్వర్ణలతా దేవి,డాక్టర్ ఆర్ సిందూజ లు విచ్చేశారు.మహిళలు మానసికంగా మరియు శారీరకంగా దృడంగా ఉండాలని ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా చెప్పారు.ఈ కార్యక్రమం లో కళాశాల మహిళా విభాగం కన్వీనర్ కవిత,సభ్యులు ఆర్ జయ శైలజ, డాక్టర్ నాగ నిర్మలా రాణి, డాక్టర్ ఆర్ శిరీష, కె సునీత, బి జ్యోతి, జమృద్ బేగం కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వాళ్లకు బహుమతులు అందించారు.

## పల్లె ప్రాంతాలలో ఉచిత మెగా వైద్య శిబిరం పేదలకు ఒక వరం



**విస్సన్నపేట,మార్చి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని వేమిరెడ్డిపల్లి గ్రామంలో మానస్ కృష్ణ భారత్ గ్యాస్ (వేమిరెడ్డిపల్లి) రామ్ సాయి పెయింట్స్ మరియు నిర్మల సాయి టైల్స్ విస్సన్నపేట వారి ఆధ్వర్యంలో కళాశాల హాస్పిటల్ డాక్టర్ల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెక్కలపు సుబ్బారావు, జువ్వ అప్పారావు గాంధీ ఐ డెంటల్ నరాలు కీళ్ల జనరల్ సంబంధిత పలువురు డాక్టర్లు 250 మందికి వైద్య పరీక్షలతో పాటు మందులు ఉచితంగా అందించారు.

## మినరల్ వాటర్ చలివేంద్రం ప్రారంభించిన గ్రామ సర్పంచ్

- సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు



**విస్సన్నపేట,మార్చి 7 (వార్తాప్రభ) :** స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో ఆరు మినరల్ వాటర్ చలివేంద్రాలను గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ప్రారంభించారు. వేసవిలో దప్పిక తెచ్చుకునే లక్ష్యంగా పాదచారులకు వాహనదారులకు మామిడికాయ కూలీలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామానికి నాలుగు పక్కల చలివేంద్రాలను ప్రారంభించడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఈవో ఓపిఆర్డి హరికృష్ణ కుమార్ ,ఉప సర్పంచ్ . మండపాటి సత్యనారాయణ రెడ్డి ,మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, ఎంపీటీసీ గద్దల మల్లయ్య, మాజీ వార్డ్ మెంబర్ నాంచారయ్య రెడ్డి నటరాజ్ కోటకిట్టు అబ్బినేని కృష్ణ ఖల్నాయక్ బాండ్స్ బాజీ కరీమా విస్సంపల్లి కిషోర్, బిజెపి నాయకులు కమలాకర్ పులపాక బాబు, అబ్బినేని బాబు తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లకు గుడిబండ లాగా తయారైన జీవోలను రద్దు చేయండి

- ప్రభుత్వ విప్ బోండా ఉమాకు టి.ఎన్.టి.యు.సి. వినతి



**విజయవాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొండా ఉమ కి ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు గత ప్రభుత్వం తీసుకువచ్చిన,జీ ఓ నెంబర్ 21, 31, లను రద్దు చేయాలని ఆటో కార్మికులకు, మరియు భవన నిర్మాణ కార్మికులకు, పి ఎఫ్, ఇ ఎస్ ఐ సౌకర్యంతో కలిపి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని రాష్ట్ర టి.ఎన్.టి.యు. సి. అధ్యక్షులు గొట్టుముక్కల రఘు రామ రాజు మరియు సెంట్రల్ నియోజకవర్గం టి.ఎన్.టి.యు.సి.అధ్యక్షులు గరిమెళ్ల చిన్నా వినతిపత్రం అంద చేశారు. గత వైసిపి ప్రభుత్వం తీసుకు వచ్చిన జీ.ఓ. నెంబర్ 21, 31జీవోలు ఆటో కార్మికుల నెత్తిపైన గుది బండల తయారు అయ్యాయాని, అపరాధ రుసుములు భారీగా పెంచి కార్మికుల నడ్డి విరిచారని గుర్తుచేశారు. ఇదే విషయాన్ని యువగళం రథసారది, యువనేత నారా లోకేష్ పాదయాత్ర లో, బొండా ఉమ నాయకత్వం లో టి. ఎన్.టి.యు.సి. కార్మికులు వినతిపత్రం అంద చేయగా, జీవో నెంబర్ 21, 31లను మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రద్దు చేస్తామని కార్మికులకు అండగా వుండి న్యాయం చేస్తామని బోండా హామీ ఇచ్చారు. కార్మికుల పక్షాన నిలబడి అసెంబ్లీ లో గళం విప్పే నాయకుడు బొండా ఉమ మహేశ్వరరావు కి మరొక్కసారి టి ఎన్ టి యు సి నాయకులు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి ఎన్ టి యు సి అధ్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజు, సెంట్రల్ నియోజకవర్గం టి ఎన్ టి యు సి అధ్యక్షులు, గరిమెళ్ల చిన్నా, టి.ఎన్.టి. యు.సి.నాయకులు కరణం సుబ్రహ్మణ్యం, దండూరి శ్రీను, ఎన్ అప్పలనాయుడు, ముని అప్పలస్వామి, ఎన్ అశోక్, కె సురేంద్ర, పి శివయ్య, వెంకటకృష్ణ,కోటేశ్వరరావు, యు ప్రసాద్, జానకిరామయ్య,కాలవ శ్రీనివాస్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెన్షనర్స్ భవనంలో మహిళా దినోత్సవవేడుకలు




**కాకినాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వేడుకలు ఘనంగా జరుగుతాయని అసోసియేషన్ కాకినాడ జిల్లా అధ్యక్షులు కె.పద్మనాభం వెల్లడించారు. ఇప్పటికే మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించామని, విజేతలకు జ్ఞాపికలు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగరాయ వైద్య కళాశాల విశ్రాంత ప్రొఫెసర్ డా.జీవిఎసెల్. అనూరాధ, అసిస్టెంట్ ట్రెజరీ అధికారిణి డి. అపర్ణ, ఏఎస్డీ మహిళా కళాశాల విశ్రాంత వైస్ ప్రిన్సిపాల్ వి.అనంతలక్ష్మి,జిజిహెచ్ వైద్యురాలు డా.టి. రత్న తదితరులు హాజరవుతారని తెలిపారు.ముఖ్య అతిథులకు చిరు సత్కారం ఉంటుందన్నారు. కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా కల్కి భగవాన్ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి,మార్చి 7 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ మదినగూడ లో అమ్మ భగవాన్ ఆలయంలో కల్కి భగవాన్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఆలయ వ్యవస్థాపకులు కొరిపల్లి రాఘవరావు,సంధ్యాదేవి దంపతులు తొలి పూజ నిర్వహించారు.నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భజనలు ప్రత్యేక పూజలతో పాటు పాదుకాభిషేకం, అన్నదానం,ప్రసాదాల వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శివ కార్యక్రమాల్లో అనాధ ఆశ్రమానికి బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులను అందజేశారు.అరవింద్ దాసాజీ పర్యవేక్షణలో నిర్వహించిన.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అన్నపూర్ణ,తులసి, రాజా,రవీందర్ తారక్,రఘు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# కరెంట్ షాక్ తో తీవ్రంగా గాయపడిన విద్యార్థి


## పరామర్శించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,మార్చి 7 (వార్తాప్రభ):**కరెంట్ షాక్ తో విద్యార్థి తీవ్రంగా గాయపడిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.చందానగర్ లోని రెయిన్బో స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న గౌరీ(12) స్నేహితురాలితో కలిసి ఆడుతుండగా షటిల్ కాక్ విద్యుత్ గల పై పడింది.ఇనుపరాడు సహాయంతో కాక్ తీసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ షాకు గురైంది.షాక్ కు గురైన గౌరీని స్థానికులు గమనించి హాస్పిటల్ కు తరలించారు.ఇట్టి విషయం తెలుసుకొని సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి తల్లిదండ్రులను,బంధువులను పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరామర్శించారు. .ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జరిగిన ఘటన చాలా దురదృష్టకరం,చాలా బాధాకరం,బాలిక ఆరోగ్యం పై అరా తీయడం జరిగినది,మెరుగైన వైద్యం కోసం కృషి చేస్తానని,తప్పకుండా న్యాయం చేస్తామని,పాఠశాల యాజమాన్యం తో మాట్లాడి సరైన న్యాయం చేస్తామని,అధైర్య పడవద్దు అని,తన వంతు సహాయ సహకారాలు ఉంటాయి అని,న్యాయం జరిగెల చూస్తామని,నిర్లక్ష్యపురితంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకువలని,అధికారులను ఆదేశించడం జరిగిందని అని ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.విద్యుత్ షాకు గురి కాగా పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ గౌరీ తల్లిదండ్రులు తమ పాప స్కూల్లో ఉందని,ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పాపను స్కూల్ నుంచి బయటకు ఎలా పంపిస్తారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.వారం రోజుల క్రితం విద్యుత్ షాకు గురైన గౌరీ గురించి స్కూల్ యాజమాన్యం పట్టించుకోలేదని,పోలీసులు పిలిచినా రావడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని,చేతులతో పాటు కడుపుకు తీవ్ర గాయాలయ్యాయని వారం రోజులుగా ఐసీయూలో చికిత్స పొందుతుందన్నారు.రెయిన్బో స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తమ పాపకు ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.వారం రోజులగా ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపాల్ అందుబాటులోకి రాకుండా తప్పించుకు తిరుగుతున్నారంటూ వాపోయారు.తండ్రికి క్యాన్సర్...గౌరీ తండ్రి క్యాన్సర్ తో పోరాడుతున్నాడని,కూతురు కరెంట్ షాక్ తో ప్రాణాలతో పోరాడుతుండడం తో తల్లి మనోవేదనకు గురవుతోంది.గౌరీని స్కూలుకు తీసుకువెళ్లడం ఇబ్బంది అవుతుందని ఇటీవలే స్కూల్ ట్రాన్స్పోర్ట్ ఫెసిలిటీ కోసం డబ్బులు చెల్లించిటు్ల తల్లి సంపూర్ణ తెలిపారు.సంఘటన జరిగిన రోజు ఉదయం స్కూల్ వ్యాన్ లోనే గౌరీ వెళ్ళిందని,సాయంత్రం వ్యాన్ చెడిపోయిందని నడుచుకుంటూ వెళ్ళమని స్కూల్ యాజమాన్యం తెలిపారు అన్నారు.వ్యాన్ పాడైన విషయాన్ని సైతం తమకు తెలియజేయకుండా పాపను ఒంటరిగా వెళ్ళమనడం ఎంతవరకు కరెక్ట్ అంటూ ప్రశ్నించింది.స్కూల్ ముందు కుటుంబ సభ్యులతో ఆందోళన చేపట్టారు.పాపకు న్యాయం చేసే వరకు స్కూల్ యాజమాన్యంతో పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు,ఎల్లమయ్య,ఓ వెంకటేష్,హన్మంత్,నరేందర్ బల్లా,యశ్వంత్,సుజాత మరియు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ ( పి 4 )సర్వేకు సహకరించండి

## - కమిషనర్ ఈవి రమణబాబు



**నందిగామ జనవరి 7 (వార్త ప్రభ)** :-రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేల కొరకై పనిచేస్తున్న సచివాలయ సిబ్బందికి ప్రజలందరూ సహకరించవలసినదిగా పురపాలక కమిషనర్ ఇ వి రమణబాబు కోరారు. శుక్రవారం స్థానిక జగజీవన్ రామ్ భవనమునందు పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్( పి 4)సర్వేకు సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి ప్రసాద్ సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది పట్టణ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆర్థిక పరిస్థితి అంచనా వేసి వారి వృత్తి వివరములను అదేవిధంగా ప్రభుత్వం నుండి మెరుగైన సహాయ సహకారాలు అందించే విధంగా సర్వే చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోడల్ అధికారులుగా నియమించబడిన మెప్మా అధికారిని ఏ సత్యవతి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళ శక్తి ప్రదర్శించబడాలి!!

● రాజకీయ, ఆర్థిక రంగాల్లో మరింత ఎదగాలి ● సంకల్ప బలంతో సత్తా చాటాలి ● పట్టుదల, స్వయంకృషితో రాణించాలి ● కాంగ్రెస్ మహిళ నేత మనాలి రాజ్ ఠాకూర్






**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 7 (వార్తాప్రభ ప్రతినిధి)**సమాజంలో మహిళ శక్తి ప్రదర్శించబడాలి అని అన్నారు కాంగ్రెస్ మహిళ నేత మనాలి రాజ్ ఠాకూర్. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముందు రోజు వేడుకలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి మనాలి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు రాజకీయ, ఆర్థిక రంగాల్లో మరింత ఎదగాలి అని అన్నారు. సంకల్ప బలంతో సత్తా చాటాలి అని పట్టుదల, స్వయంకృషితో రాణించాలి అని సూచించారు. మహిళలకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సోదరుడిగా అన్నివేళలా తోడుగా నిలుస్తూ మీ సమస్యలు పరిష్కరిస్తారని సభా సాక్షిగా తెలిపారు. అనంతరం పోటీలలో ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు డాక్టర్ జి.శారద, సవిత, శ్రీదేవి, కిరణ్మయి, సమత, అరుణ, డాక్టర్ స్రవంతి, ఉష, జలజ, శ్రీలత, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 16 నెలల పాపను బతికించండి

● ప్రాణాపాయ పరిస్థితుల్లో చిన్నారి ● దాతలు సాయం చేయాలని తల్లిదండ్రుల వేడుకోలు

**హైదరాబాద్,మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంకా పూర్తిగా ప్రపంచానికి పరిచయం చూడకముందే ఆ పాపకు, కోలుకోలేని కష్టం వచ్చింది. ఎదిగే వయస్సులో ఇంట్లో బుడి బుడి నడకలతో ఇంట్లో సందడి చేయాల్సిన ఆ చిన్నారి.. రెండు కిడ్నీలు పనిచేయకపోవడంతో తీవ్ర బాధను అనుభవిస్తోంది. చేతిలో చిల్లి గవ్వలేని ఆ పేద కుటుంబం దాతలు సాయం చేస్తారా.. అంటూ ఆశగా ఎదురు చూస్తోంది. ప్రస్తుతం బంజారాహిల్స్ రోడ్ నెంబర్.10 లోని లిటిల్ స్టార్ హాస్పిటల్ ఎమర్జెన్సీ వార్డు నాలుగో అంతస్తు లో ప్రస్తుతం చికిత్స పొందుతోంది. 16 నెలల పాపను కాపాడంటూ పిలుపు అందుకున్న ట్రూ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారు పరామర్శించారు. రూ.15000/- ఆర్థిక సాయం చేస్తూ సంస్థ అధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్ వారి తల్లిదండ్రులకు చెక్కును అందించారు. దాతలు పెద్ద మనసు చేసుకుని, చిన్నారికి ప్రాణం పోయాలని వారి కుటుంబ సభ్యులతోపాటు ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రజలను కోరారు. సాయం చేయాలనుకునేవారు SBI బ్యాంక్ యాప్రాల్ బ్రాంచి అకౌంట్ నెంబర్: 38824749123, IFSC కోడ్: SBIN0022112, అకౌంట్ పేరు: చల్లా నవీన్ కు లేదా, ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ 9177983367కు సాయం చేయాలని కోరారు.



# మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగినప్పుడే సమాజ ప్రగతి- డాక్టర్ ఆలపాటి



**శేరిలింగంపల్లి,మార్చి 6 (వార్తాప్రభ):**మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగినప్పుడే సమాజం ప్రగతి పథంలో నడుస్తుందని ప్రపంచ ప్రఖ్యాతి మోటివేషనల్ స్పీకర్,ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి అన్నారు.శేరిలింగంపల్లి రచయితల సంఘం,తెలుగు వెలుగు సాహిత్య వేదిక,ఎస్ వి ఫౌండేషన్ సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదిగిన,ఉత్తమ ఉపాధ్యాయురాలు మేచినేని సుభాషిని కి చందానగర్ ,హుడా కాలనీలో ఆదర్శ మహిళ అవార్డును ప్రధానం చేశారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ మోటూరి నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సత్కార సభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రపంచ ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఆలపాటి మాట్లాడుతూ..మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని అందుకు ఆత్మస్థైర్యమే ఆయుధం కావాలని ఆయన అన్నారు.జీవితంలో పెను సవాళ్ళను ఎదుర్కొంటూ విజయం సాధించిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్,సినీ గాయకుడు రవి వర్మ మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడం అంత సులువైన పని కాదని అందుకు ఆత్మవిశ్వాసం,ధైర్యం,అంకితభావం అవసరమన్నారు.అన్నీ ఉన్నా జీవితంలో ఏమి సాధించలేని మహిళలు ఎందరో ఉన్నారని వారందరికీ.భిన్నంగా సుభాషిణి ఏడుపదుల ఏళ్లు నిండినా ఎందరికో ఉపాది కల్పించటం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా.. ఉపాధ్యాయురాలు,ప్రముఖ పారిశ్రామికవేత్త,మేచినేని సుభాషిణికి శేరిలింగంపల్లి రచయితల సంఘం,తెలుగు వెలుగు సాహిత్య వేదిక,ఎస్ వీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ మహిళ అవార్డు ను డాక్టర్ ఆలపాటి,ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు,మ్యూజిక్ డైరెక్టర్ రవి వర్మ చేతుల మీదుగా ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో సుప్రసిద్ధ కవులు వసీరా.. పత్తిపాక సురేందర్, శేరిలింగంపల్లి రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా,కార్యవర్గ సభ్యురాలు సుమ చంద్ర, వనజ ప్రియ,కుటుంబ సభ్యులు వేణు, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# కలువాయిలో మాజీ సీఎం దిష్టిబొమ్మ దగ్ధం.



**కలువాయి మార్చి 07 (వార్తాప్రభ)**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలనుఖండిస్తూ కలువాయి మండలంలో శుక్రవారం దిష్టిబొమ్మ దగ్నం చేసారు. జనసేన నాయకులుమండల అధ్యక్షుడు పెరంకొండ మనోహర్ అధ్యక్షతన బస్టాండ్ ఆవరణలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి జగన్మోహన్ రెడ్డి ఖబర్దార్ అంటూ నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఒకటి నుంచి 21 స్థానాలకు సంపాదించి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని తెలియజేశారు.ఇదే జగన్మోహన్ రెడ్డి 175 స్థానాల్లో పోటీ చేసి ఈరోజు ప్రతిపక్ష హోదా అయిన ఇవ్వండి అనే స్థితికి దిగజారాడు.జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకొని అసెంబ్లీలో జరిగే సమావేశానికి హాజరై ప్రజా సమస్యల మీద మాట్లాడితే బాగుంటుంది. అంతేకానీ డివియేషన్ పాలిటిక్స్ వల్ల ప్రజలకు ఉపయోగం లేదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు విచ్చేసిన జిల్లా కార్యదర్శి చమ్మండి రాధమ్మ వెంకటగిరి పట్టణ అధ్యక్షులు అనిల్ రామారావు ఉపాధ్యక్షుడు కోన రవిశంకర్ నియోజవర్గ నాయకులు జంపాల ప్రకాష్ అంజూరి చిరంజీవిలు వెంకటేశ్వరరావు ఎద్దుల రామ్మోహన్ పవన్ కుమార్ తోకల ప్రవళిక నరేష్ రామ్ కిషోర్ వెంకటపతి పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేసారు. జనసేన నాయకులకు జనసైనికులు పేరు పేరునా ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రీ సర్వేలో రైతులు అందుబాటులో ఉంటే ఇబ్బందులు తలెత్తవు

## - విజయవాడ రెవెన్యూ డివిజన్ అధికారి చైతన్య



**ఇబ్రహీంపట్నం, మార్చి 7 (వార్తా ప్రభ ప్రతినిధి):**– భూములు రీ సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి నమోదు చేయించుకుంటే భవిష్యత్ లో ఇబ్బందులు తలెత్తవని విజయవాడ రెవెన్యూ డివిజన్ అధికారి చైతన్య అన్నారు. మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో శుక్రవారం రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు విచ్చేసిన ఆర్డీవో సర్వే ఎలా జరిగింది? భూముల హద్దులు, కొలతలు ఎలా నమోదు చేశారు? నోటీసులు ఇచ్చారా? సర్వేకు హాజరయ్యారా? లేదా? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పట్టాదారు పాసుపుస్తకం కోసం దరఖాస్తు చేశామని ఇంకా రాలేదని ఓ రైతు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. అయితే అడంగల్ లో నమోదయి ఉండటం వల్ల రీ ప్లేస్ మెంట్ చేసుకోవాలని సూచించారు. ఇంకా నమోదు కాని డాక్యుమెంట్లు ఉంటే వెంటనే వీఆర్వోను సంప్రదించి నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **మధ్యాహ్న భోజన పథకం తనిఖీ** మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆర్డీవో చైతన్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనంలో నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం డేవిడ్ రాక్ ఫెల్లర్, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# ఎలక్షన్ ఏదైనా విజయం బిజెపిదే!!

● మోడీ నాయకత్వానికి 30 ఏళ్ల వరకు డోఖా లేదు
● ఆలోచించి గెలిపించిన మేధావులకు కృతజ్ఞతలు
● 32వ డివిజన్ బిజెపి ఇన్చార్జి బొడ్డుపల్లి రంజిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 7 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎలక్షన్ ఏదైనా విజయం బిజెపిదే అని సంతోషం వ్యక్తం చేశారు రామగుండం నగలపారక సంస్థ 32వ డివిజన్ బిజెపి ఇన్చార్జి బొడ్డుపల్లి రంజిత్ కుమార్. ఈ మేరకు గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయదుందుభి మోగించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి మిఠాయి పంచి పెట్టారు. అనంతరం రంజిత్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ......మోడీ నాయకత్వానికి 30 ఏళ్ల వరకు డోఖా లేదు అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న కాషాయ రంగు భారతీయుల విశ్వాసం అని తెలిపారు. ఆలోచించి గెలిపించిన మేధావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి రామగుండం అసెంబ్లీ బిజెపి కన్వీనర్ కొండపర్తి సంజీవ్, మామిడి మణికంఠ, శ్రీకాంత్, భరత్, ప్రణయ్, ఆకాష్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనతోనే నియోజకవర్గం సమగ్రాభివృద్ధి- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**జగద్గిరిగుట్ట మార్చి 7 (వార్తాప్రభ)** : జగద్గిరిగుట్ట షిరిడి హిల్స్ – ఏ కాలనీలో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మౌలిక వసతుల కల్పనతోనే సమాగ్రాభివృద్ధి సాధ్యమని, కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో మాలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపి రెడ్డి, మల్లేష్ గౌడ్, జైహింద్, మజ్జి శ్రీనివాస్, విఠల్ ముదిరాజ్, ముంతాజ్, అజం, నాని, నాగరాజు గౌడ్, మహేందర్, జయకృష్ణ, షిర్డి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శశిధర్ ముదిరాజ్, కాలనీ వాసులు బాబు గౌడ్, విఠల్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి, యాదిరెడ్డి, జి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం

## - ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**నిజాంపేట్ మార్చి 7 (వార్తాప్రభ)** : నిజాంపేట్ లోని సప్తపది గార్డెన్స్ లో ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 10వ వార్షికోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమానికి శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ....మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమని, ఇంట్లో ఒక పురుషుడు చదువుకుంటే ఆ ఇళ్లు మాత్రమే అభివృద్ధి చెందుతుందని, అదే ఒక మహిళ చదువు ఆ కుటుంబంతో పాటు సమాజాభివృద్ధికి దోహదపడుతుందని, మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించినపుడే దేశాభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధన్ రాజ్ యాదవ్, గాజుల సుజాత, విజయలక్ష్మి, నాయకులు సాంబశివా రెడ్డి, ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చలసాని భారతి, శ్రీలత, పద్మ, సుజాత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఏపీలో కొత్త జిల్లాలు... కూటమి స్ట్రాంగ్ డెసిషన్ !

ఏపీలో కొత్త జిల్లాలు మరిన్ని ఏర్పాటు అవుతాయా అన్నది చర్చగా ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు దాటుతోంది. టీడీపీ 2022లో వైసీపీ ప్రభుత్వం కొత్తగా 13 జిల్లాలను ఏర్పాటు చేసిన తీరు పట్ల అప్పట్లో తీవ్ర విమర్శలు చేసింది. అవన్నీ ఒక పద్ధతి ప్రకారం జరగలేదని కూడా హాట్ కామెంట్స్ చేసింది. దాని వల్ల తీవ్ర అన్యాయం జరగడమే కాకుండా పాలన మరింత ఇబ్బందికరంగా మారిందని కూడా టీడీపీ సహా నాటి విపక్షాలు ధ్వజమెత్తాయి. దాంతో పాటు చాలా చోట్ల తమకు కొత్త జిల్లాలు కావాలని డిమాండ్లు వచ్చాయి. అలాగే జిల్లా కేంద్రాలను మార్చాలని కూడా కోరుతూ వచ్చారు. దీంతో తాము అధికారంలోకి వస్తే ఈ అన్యాయాలను సరిచేస్తామని టీడీపీ చెప్పింది. ఇపుడు తీరా అధికారంలోకి వచ్చి ఏడాదికి దగ్గర పడుతున్న వేళ కొత్త జిల్లాల గురించి టీడీపీ కూటమి ఆలోచనలు ఏమిటి అన్నది అంతా చర్చిస్తున్నారు. అయితే కొత్త జిల్లాల విషయంలో ఎలాంటి ఆలోచనలు లేవని కొత్త జిల్లాలు అన్నవి ఉండవని శాసనమండలిలో రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కీలక ప్రకటన చేశారు. ఆయన మండలిలో కొందరు ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ కొత్త జిల్లాలు ఏర్పాటు అన్న ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పైగా ఆయన వైసీపీ ప్రభుత్వం మీద విమర్శలు చేశారు. ఎటువంటి శాస్త్రీయమైన విధానం లేకుండా నాటి ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిందని అన్నారు. అంతే కాదు కేబినెట్ లో కూడా ఈ అంశం పెట్టి డిస్కషన్ చేయలేదని అన్నారు. ఈ పరిణామాల వల్లనే సమస్యలు తలెత్తాయని అన్నారు. అయితే తాము మాత్రం కొత్త జిల్లాల జోలికి పోవడం లేదని మంత్రి క్లారిటీ ఇచ్చేశారు. ఇదిలా ఉంటే ఏపీలో మర్కాపురం జిల్లాగా చేయాలని డిమాండ్ ఉంది. అలాగే అల్లూరు జిల్లా నుంచి రంప చోడవరాన్ని వేరు చేసి కొత్త జిల్లాగా ప్రకటిస్తారని భావిస్తూ డిమాండ్ చేస్తున్నారు. అల్లూరు జిల్లా కేంద్రం అయిన పాడేరుకి అది బహు దూరమని అక్కడి వారి ఆలోచన. ఇక రాయలసీమలో కొత్త జిల్లాల కోరిక ఉంది. ఉత్తరాంధ్రాలో బొబ్బిలిని కొత్త జిల్లాగా చేయాలని కోరుతున్న వారూ ఉన్నారు. ఈ పరిణామాల క్రమంలో కొత్త జిల్లాలను కనుక పట్టుకుంటే తేనేతుట్టెను కదిపినట్లే అన్న ఆలోచనలు ప్రభుత్వానికి ఉన్నాయని అంటున్నారు. అందుకే ఆ విషయం మీద ప్రభుత్వం ముందుకు పోవడం లేదని అంటున్నారు. అయితే టీడీపీ పొలిట్ బ్యూరోలో మాత్రం గత నెలలో కొత్త జిల్లాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. కానీ ఆ తరువాత ఏమి ఆలోచించారో తెలియదు కానీ మంత్రి నుంచి ఈ రకమైన స్టేట్మెంట్ వచ్చింది అని అంటున్నారు. వైసీపీ విషయం తీసుకుంటే ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేయడం వల్ల సరిహద్దులు మారాయి. ఇబ్బందులు వచ్చాయి. దూరాలూ భారాలూ పెరిగాయన్న విమర్శలు ఉన్నాయి. కొన్ని చోట్ల అయితే జిల్లా కేంద్రం మార్చాలని అప్పట్లోనే డిమాండ్లు వచ్చాయి. కానీ కూటమి ప్రభుత్వం వీటిని ఇపుడు పక్కన పెట్టినట్లుగా ఉంది. అదే సమయంలో కొత్తగా అద్దనికి, మడకశిర, ఎమ్మిగనూరు, ఉదయగిరిలను కొత్తగా రెవిన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వం ఆలోచనగా ఉందని అంటున్నారు. సో కొత్త జిల్లాల ముచ్చట్లు కూటమి ప్రభుత్వం ఇప్పట్లో చేయదనే అంటున్నారు. డీలిమిటేషన్ జరిగి కొత్తగా ఎంపీ సీట్లు పెరిగిన తరువాత మారిన భౌగోళిక నైసర్గిక పరిస్థితులను గమనంలోకి తీసుకుని భవిష్యత్తులో ఏమైనా చేసే వీలు ఉంది అని అంటున్నారు.

## సివిల్ సప్లై హమాలీలకు అండగా కూటమి ప్రభుత్వం

**- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సివిల్ సప్లై హమాలీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారి ఆర్థిక భద్రతను మెరుగుపరచడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పౌరసరఫరాల సంస్థలో పనిచేసే హమాలీల లోడింగ్, అన్లోడింగ్ ఛార్జీలను ప్రభుత్వం పెంచింది.క్వింటాలుకు గతంలో రూ.25 ఉండగా, ఇప్పుడు రూ.3 పెంచి రూ.28గా నిర్ణయించారు.దీనికి సంబంధించిన జీవోఆర్ నంబర్ 14ను ప్రభుత్వం జారీ చేసింది. స్వీటు కోసం రూ.1300 నుంచి రూ.1500కు పెంచారు.దసరా బోనస్ రూ.6000 నుంచి రూ.6,500కు పెంచారు.గన్నీ (బేలు) రూ.50 నుంచి రూ.55కు పెంచారు.పామాయిల్ బాక్సుకు రూ.0.50 నుంచి రూ.0.75 పైసలకు పెంచారు.ప్రతి ఎంఎల్ఎస్ పాయింట్లో మంచినీటికి నెలకు రూ.600 నుంచి రూ.వెయ్యికి పెంచారు.ప్రతి హమాలీకి మూడు జతల యూనిఫాం, స్వీపరు ప్రస్తుతం అమలవుతున్న వేతనంపై 1000 రూపాయలు అదనంగా పెంచేందుకు ప్రభుత్వం అంగీకరించింది.హమాలీల కూలీ రేట్లు పెంచినందుకు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ హమాలీల రాష్ట్ర యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళల అభివృద్ధి దేశాభివృద్ధి - రాయన భాగ్యలక్ష్మి, నగర మేయర్

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు మరియు నగరంలోని మహిళలకు శుభాకాంక్షలు**



**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళల అభివృద్ధి అంటే దేశ అభివృద్ధి అని నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఉద యం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాల యంలో, తన చాంబర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు మరియు నగరంలోని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రతి మహిళ విద్యలో, వృత్తిలో అభివృద్ధి చెందడం వలన దేశ సమగ్ర పురోగతి సాధ్యమవుతుంది. సమాజంలో మహిళల స్థానం మరింతగా బలపడాలని, మహిళల సాధికారత ద్వారా కుటుంబాలు, సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు. మున్సిపల్ సంస్థ మహిళా ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, వారి కృషి నగర అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుంది. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆమె ఆకాంక్షించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన, విద్యలో పురోగతి సాధించేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతుంది అని మేయర్ తెలిపారు.

# గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్సలు

**యూని పోర్టల్ వాట్స్ విధానంలో ఊపిరాడక ఇబ్బంది పడుతున్న వ్యక్తికి ప్రాణదానం**




**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మినిమల్లి ఇన్వేజ్ పద్ధతిలో శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తికి, తరచూ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న మహిళకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మినిమల్లి ఇన్విజివ్ ( చిన్న గాటుతో) యూని పోర్టల్ వాట్స్ విధానంలో గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్లో అరుదైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. గుంటూరు కు చెందిన 60 సంవత్సరాల వ్యక్తి బీపీ, షుగర్ తో బాధపడుతూ అకస్మాత్తుగా ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ అత్యవసర పరిస్థితుల్లో మూడు రోజుల క్రితం కిమ్స్ శిఖర హాస్పిటల్ కు తీసుకువచ్చారు. చీఫ్ కన్సల్టెంట్ థొరాసిక్, మినిమల్ యాక్సిస్ సర్జన్ డాక్టర్ ఖాజా అబ్దుల్ మోయిన్ బేగ్ నేతృత్వంలో వెంటనే రోగిని పరీక్షించగా కుడి వైపు ఊపిరితిత్తిలో గాలిబుడగ ఏర్పడి అది పగిలిపోయి లంగ్ పూర్తిగా కుంచించుకు పోయినట్లు గుర్తించారు. యూని పోర్టల్ వాట్స్ విధానంలో చిన్న గాటుతో శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఇలాంటి శస్త్ర చికిత్సలను బైపాస్ సర్జరీ లో పెద్దకోత లేకుండా నిర్వహించామన్నారు, ఈ రోగి అత్యవసర పరిస్థితిని పరిగణలోకి తీసుకొని యూని యూని పోర్టల్ వాట్స్ విధానంలో కేవలం గంటన్నరలోని శాస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించామని డాక్టర్ ఖాజా అబ్దుల్ మోయిన్ బేగ్ తెలిపారు. మరో కేసులో విజయవాడకు చెందిన 38 సంవత్సరాల గృహిణి తరచూ లంగ్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ ఇబ్బంది పడుతూ హాస్పిటల్ కు తీసుకువచ్చారని, ఈ మహిళను పరీక్షించిన డాక్టర్ల బృందానికి లంగ్ ఎడమవైపు కింది భాగంలో నీటి గడ్డ లాంటిది ఉండడాన్ని గుర్తించారు. ఈమెకు కూడా యూని పోర్టల్ వాట్స్ విధానంలో శాస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. శస్త్ర చికిత్స పూర్తయిన మూడు రోజుల్లోనే ఇద్దరు పేషెంట్స్ డిశ్చార్జ్ చేశామని, శాస్త్ర చికిత్సలో అనస్తీసియా, క్రిటికల్ కేర్ విభాగాలకు చెందిన నిపుణుల సహకారంతోనే అరుదైన శాస్త్ర చికిత్సలను నిర్వహించడం జరిగిందని డాక్టర్ అబ్దుల్ మోయిన్ బేగ్ తెలిపారు. ఈ రెండు కేసుల్లో సమస్యల కారణాలు వేరువేరు అయినా ఇద్దరికీ యూని పోర్టల్ వాట్స్ విధానంలో అరుదైన శస్త్ర చికిత్సలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా విజయవంతంగా నిర్వహించినందుకు కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అద్విక్ బొల్లినేని, కిమ్స్ శిఖర హాస్పిటల్ సి ఓ ఓ సుధాకర్ జాదవులు డాక్టర్ల బృందాన్ని అభినందించారు.

## ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను కలిసిన ఈ.పి.ఎస్ 95 పెన్షనర్స్ పార్లమెంట్ లో పెన్షన్ పెంపు విషయం ప్రస్తావించాలని వినతి పత్రం అందజేత



**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పబ్లిక్ , ప్రైవేట్ సెక్టార్స్ లో పనిచేసి రిటైర్డ్ అయిన ఈ.పి.ఎస్.95 పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నేషనల్ యాజిటేషన్ కమిటీ ఎన్.టి.జిల్లా సభ్యులు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ భవనం ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం వారంతా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ను కలిసి తమకు ఈ.పి.ఎఫ్.వో పెన్షన్ స్కీమ్ కింద ఇచ్చే పెన్షన్ ను కోషియారి కమిటీ సిఫార్స్ ప్రకారం ఇప్పటి కాలానికి అనుగుణంగా కనీస ఫించన్ రూ.7,500 లతో పాటు కరువుభత్యం కలిపి ఇచ్చే అంశం పార్లమెంట్ లో ప్రస్తావించాలని వినతి పత్రం అందజేశారు. కోషియారి కమిటీ 2013లో కనీస ఫించన్ రూ.3,000 లతో పాటు కరువు భత్యం కలిపి ఇవ్వాలని కేంద్రప్రభుత్వానికి సిఫార్స్ చేసింది. కోషియారీ కమిటీ నివేదిక సమర్పించి ఎనిమిదేళ్లు గడిచిన ఇప్పటికీ ఆ సిఫార్స్ అమల్లోకి రాలేదని వివరించారు. పార్లమెంట్ తమ సమస్యను ప్రస్తావించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఈ.పి.ఎస్.95 పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున దేశ వ్యాప్తంగా ఎంపి లందరికీ వినతి పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. వారి సమస్యను తెలుసుకున్న ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సానుకూలంగా స్పందించి లోక్ సభలో ఈ అంశం ప్రస్తావనకు తీసుకువస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ.పి.ఎస్.95 పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సౌతిండియా జాయింట్ సెక్రటరీ ఎల్.మురళీ కృష్ణ,నేషనల్ యాజిటేషన్ కమిటీ నేషనల్ జాయింట్ సెక్రటరీ కె.సాంబశిరావు , నేషనల్ యాజిటేషన్ కమిటీ ఎన్.టి.జిల్లా నాయకులు కొల్లిపర శ్రీనివాసరావు, నేషనల్ టి.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ చాగంటి నరసింహారావు, కె.మాధవరావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాంసపు వ్యర్థాలను చేపలకు మేతలాగా వేయరాదు

● చేపలను సహజ ఆహారపు అలవాట్లకు దూరంగా చెయ్యొద్దు ● వ్యర్థాల నుండి సంపద సృష్టించే విధంగా చర్యలు చేపట్టండి ● విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే సురేష్ బాబు, చికెన్ మటన్ బీఫ్ మరియు ఫిష్ షాపుల యాజమాన్యులు యజమానుల తో వ్యర్థ నిర్వహణపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల మాంసపు షాపుల నుండి వచ్చే వ్యర్థాలను ప్రైవేటు వ్యక్తులు సేకరించి వాటిని చేపల చెరువులకు వాడుతున్నారని, అలా చేస్తే ప్రభుత్వ ఉత్తర్వులు 56, అనిమల్ హస్బెండరీ డైరీ డెవలప్మెంట్ అండ్ ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఏ హెచ్ డి డి అండ్ ఎఫ్ (ఫిష్) 4/11/2016 ప్రకారం మాంసపు షాపుల వారు వ్యర్థాలను చేపల చెరువులకు వేయకూడదని ఆదేశాలు జారీ చేయగా, ఆ వ్యర్థాల నిర్వహణ గురించి చర్చించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ వ్యర్థాల సేకరణ కొరకు తగిన మార్గదర్శకాలను తయారుచేసి త్వరలోనే సమగ్ర ప్రణాళిక ప్రకారం అభ్యర్థాలను సేకరించి వాటిని సరైన రీతిలో డిస్పోస్ చేసేటట్టు చర్యలు తీసుకుంటామని అన్నారు. వాటిని సేకరించడమే కాకుండా ఆ వ్యర్థాలను కంపోస్టింగ్, బయో మిథునైజేషన్ వంటి వివిధ పద్ధతులను వాడి వ్యర్థాల నుండి సంపద తయారు చేసేటట్టు చర్యలు తీసుకుంటామని అన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో మాంసం షాపులలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం నిషేధమని, 120 మైక్రోన్లకంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ను వాడారాదనీ, సానిటరీ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యామైన చర్యలు తీసుకుంటామని ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు అన్నారు.ఈ సమావేశంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపీనాయక్, సానిటరీ సూపర్వైజర్లు, మాంసపు షాపు యజమానులు పాల్గొన్నారు.

# నిషిద్ధ క్యారీ బ్యాగుల వినియోగం నిబంధనలు ప్రకారం తప్పే....

● నిషిద్ధ క్యారీ బ్యాగులు అమ్మే వారి నిబంధన ఉల్లంఘున ఒప్పేనా
● అమ్మే వారికి వర్తించని నిబంధనలు కొనే వారికి, వాడే వారికే వర్తిస్తాయా...?

**(యేమినేని వెంకట రమణ)**



**విజయవాడ పశ్చిమమార్చి 7 : (వార్తా ప్రభ ప్రతినిధి)**మద్యపానం ఆరోగ్యానికి హానికరమని, అలాగె పొగ తాగడం క్యాన్సర్ మూలకారణం.. ఇలా కంటితుడుపు ప్రకటనలు చూస్తూనే ఉంటాం... కానీ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు అక్షయ పాత్రలాంటి మద్యపానం, ధూమపానం పూర్తిగా నిషేధంపై ఎవ్వరూ నిర్ణయం తీసుకోరు. అలాగే విజయవాడలో నగర పాలక సంస్థ అధికారులు నగరంలో నిషిద్ధ ప్లాస్టిక్ వాడకం, నిషిద్ధ క్యారీ బ్యాగ్స్ వాడకాన్ని పూర్తిస్థాయిలో నిలువరించలేక పోతున్నారు. మొక్కుబడిగా అప్పుడప్పుడు షాపుల్లో తనిఖీలు నిర్వహించి "మ మ" అనిపిస్తున్నారు.అస్సలు అమ్మేవాడిని వదిలేసి వాడే వాడిని పట్టుకోవడం విడ్డురంగా ఉందనే చెప్పాలి. నిషిద్ధ క్యారీ బ్యాగులు వినియోగదారులకు ఇస్తున్నారని పచారి షాపులు, కూరగాయల షాపులు,స్వీట్స్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్న వి ఎమ్ సి అధికారులు షాపు యజమానులకు జరిమానాలు విధిస్తున్నారు.అంటే జరిమానా చెల్లిస్తే తప్పు ఒప్పు అవుతుందా...? అమ్మేవాడిని వదిలేసి కొనేవాడికి జరిమానా సబబేనా.... అసలు ప్లాస్టిక్ అమ్మకాలకు పాతబస్తీ కేంద్ర బింధువనే విషయం అధికారులు అందరికీ తెలిసిందే. హోల్ సేల్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా నిషిద్ధ క్యారీ బ్యాగులు అమ్ముకునే వెసులుబాటు ఎవరిచ్చారు. హోల్ సేల్ వ్యాపారులు జోలికి వెళ్ళే దమ్ము వివెంసీ అధికారులకు లేదా...? అస్సలు తయారు చేసేవారికేమో అనుమతులు ఇస్తారు. హోల్ సెల్ అమ్మకాలు బహిరంగంగా జరుగుతాయి. ఆ రెండు అంశాలు చర్చకురావు. గంజాయి పంట సాగు చేసేవారిని వదిలేసి స్మగ్లింగ్ చేసే వారిని, గంజాయి మత్తులో తూగే వారిపై కేసులు పెట్టి అరెస్ట్ చేసిన చందంగా ఉంది వి ఎమ్ సి అధికారులు పనితీరు... అనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఉత్తర భారత దేశం నుండి వలస వచ్చిన వ్యాపారులు ఇక్కడ ప్లాస్టిక్ వ్యాపారుల సామ్రాజ్యాన్ని సృష్టించు కొన్నారు. విజయవాడ నగరంలో ఒక్కరు కూడా ప్లాస్టిక్ హోల్ సెల్ వ్యాపారాలు చేయడానికి ధైర్యం చేయడంలేదు. అలాగే ఇక్కడ అధికారులు కూడా ప్లాస్టిక్ వ్యాపారులకు నియంత్రించేందుకు ధైర్యం చేయడంలేదనే అపవాదు మోయాల్సి వస్తుంది. అస్సలు ప్లాస్టిక్ అమ్మకాల షాపుల లైసెన్సు రద్దు చేసే దిశగా అధికారులు అడుగులు వేస్తే వి ఎమ్ సి అధికారులు విజయవాడ నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా తయారు చెయ్యొచ్చు.



## దహన షెడ్ ల నిర్మాణాలకు 3 లక్షలు మంజూరు

**విస్సన్నపేట మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హిందూ స్మశాన వాటికల అభివృద్ధికి విధులు మంజూరు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందు ఉన్నాయని హిందూ స్మశాన వాటికలలో దహన షెడ్ ల నిర్మాణాలకు మూడు లక్షలు మంజూరు చేస్తామని ఆసక్తికర గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నరేగా పిడి రాము మీడియా సమావేశంలో తెలియజేశారు.

## "9 న ఎస్ .హెచ్ .ఓ. లో మహిళలకు ఉచిత వైద్య శిబిరం - ఆరోగ్య అవగాహన సభ"

**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 9వ తేదీ ఆదివారం ఉదయం గుంటూరులోని 2/1 బ్రాడీపేటలో గల ఎస్ .హెచ్. ఓ. మీటింగ్ హాల్లో "మహిళలకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం- ఆరోగ్య పరిరక్షణ చర్యలపై శాస్త్రీయ అవగాహన సభ" నిర్వహిస్తున్నట్టు నిర్వహణ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్, పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలోతెలిపారు. సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించే ఈ వైద్య శిబిరం...ఆదివారం ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు జరుగుతుందన్నారు .శిబిరంలో ప్రముఖ స్త్రీల ,ప్రసూతి , సంతాన సాఫల్య వైద్యనిపుణులు డాక్టర్ డి పద్మజ పాల్గొంటారన్నారు. అంతేకాక మహిళల ఆరోగ్య పరిరక్షణ ప్రయోజనార్థం ఈనెల 31వ తేదీ వరకు అతి తక్కువ ఖర్చుకే మహిళలకు సంబంధించిన అన్ని రకాల హార్మోన్స్ పరీక్షలు ,క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, కేవలం 1250 రూపాయలకే 86 పరీక్షల కంప్లీట్ హెల్త్ చెకప్ నిర్వహిస్తామన్నారు .ఈ సదుపాయాలను మహిళలు వినియోగించుకోవాలని వారు ఆ ప్రకటనలో కోరారు .

## శ్రీరామ్ వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



**కనిగిరి మార్చి 7 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రముఖ రియల్టర్ శ్రీరామ్ శ్రీనివాసులు ధర్మపత్ని శ్రీమతి రత్నకుమారి దంపతుల కనిష్ట పుత్రిక సుస్మిత, నెల్లూరు జిల్లా కందుకూరు గ్రామ వాస్తవ్యులు శ్రీ శెట్టి వెంకట కృష్ణారావు శ్రీమతి సునీత లో ఏకైక పుత్రుడు వెంకట సాయి సుధీర్ ల వివాహ వేడుకలు గురువారం రాత్రి పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపము నందు రోహిణి నక్షత్ర యుక్త తులా లగ్న పుష్కరాంశమునందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో శ్రీరామ్ వెంకట్రావు, శ్రీమతి ప్రమీల దంపతులు, కనిగిరి బిజెపి నియోజకవర్గ ఇన్ చార్జ్ కొండిశెట్టి వెంకటరమణయ్య, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య,అల్లు శ్రీనివాసులు దంపతులు, ఆకుల మోహన్, ఆకుపాటి వెంకటేష్, షేక్ షంషూర్, బండ్ల నారాయణ, పోక నాయుడు బాబు, మట్లే రాహుల్ యాదవ్, యరశింగు రాయుడు, శ్రీరామ్ వారి బంధుమిత్రులు, శ్రీ శెట్టి వారి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## జగన్మాత సన్నిధిలో శుక్రవారం విశేష పూజలు







**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పవిత్ర ఇంద్రకీలాద్రి క్షేత్రంలో కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వరులకు శుక్రవారం విశేష నిత్య పూజలు వైభవంగా జరిగాయి.శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రీతిపాత్రమైన శుక్రవారం పురస్కరించుకుని భక్తులు వివిధ ఆర్జిత సేవల్లో పాల్గొన్నారు.లక్ష కుంకుమార్చన, చండీ యాగం, శ్రీ చక్ర నవావరణార్చన, శాంతి కళ్యాణం పూజల్లో విశేషరీతిలో భక్తులు విరివిగా పాల్గొన్నారు.కొండదిగువు నుండి ఏర్పాటు చేసిన ఉచిత బస్ సదుపాయం ఉపయోగించుకుని భక్తులు ఇంద్రకీలాద్రి చేరుకున్నారు. వృద్ధులు, వికలాంగుల నిమిత్తం ఏర్పాటు చేసిన బ్యాటరీ వాహనాల ద్వారా ఓం మలుపు నుండి ప్రోటోకాల్ ఆఫీస్ వరకు వృద్ధులు, వికలాంగులకు ఉచితంగా కల్పించిన రవాణా సదుపాయం భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉపయోగపడింది. అమ్మవారిదర్శనం అనంతరం దేవస్థానం అందిస్తున్న ఉచిత ప్రసాదము, నిత్య అన్నప్రసాదమును భక్తులు భక్తి శ్రద్ధలతో స్వీకరించారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట మార్చి 7 (వార్తప్రభ)**విజయవాడ, వెంకటరమణ ట్రస్ట్ హాస్పిటల్ నందు జగ్గయ్య పేట నియోజకవర్గానికి చెందిన పలువురు వివిధ ప్రమాదాలకు గురై చికిత్స పొందుతున్నారు అనే విషయాన్ని తెలుసుకొని శుక్రవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వెంకటరమణ ట్రస్ట్ హాస్పటల్ లో జగ్గయ్యపేట మండలం, రావిరాల గ్రామానికి చెందిన మైల నాగేశ్వరరావు, గౌరవరం గ్రామానికి చెందిన కక్కెర సత్య కృష్ణ, ధర్మవరప్పాడు తండాకి చెందిన భూక్య శ్రీను నాయక్, బూదవాడ గ్రామానికి చెందిన పొన్నగండ్ల నర్సిరెడ్డి లను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

# బ్రిటిష్ కాలం నాటి కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

**నగరంలో అక్కడక్కడ 100 సంవత్సరాల నాటి కట్టడాలు**



**మచిలిపట్నం మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నంలో డేంజర్ బెల్స్ మోగిస్తున్న పురాతన బిల్డింగ్ కట్టడాలు. బ్రిటిష్ కాలం నాటి కట్టడాలలో నేటికీ నివాసం. దాదాపు 100 సంవత్సరాల కాలం నాటి శిథిలావస్థలో ఉన్న నివాస కట్టడాలు నగరంలో నేటికీ అక్కడక్కడ కనిపిస్తున్నాయి. ప్రమాదం జరిగినాక బాధపడటం కంటే... ప్రమాదం జరగకముందే నగరపాలక సంస్థ అధికారులు పురాతన బిల్డింగ్ యజమానులకు మేలుకొలుపు చేయాల్సిన అవసరం ఉంది.బ్రిటిష్ కాలం నాటి పురాతన కట్టడాలు మచిలీపట్నం 9వ డివిజన్ పరాసు పేటలో దర్శనమిస్తోంది. స్వాతంత్రం కు పూర్వం బ్రిటిష్ కాలం 1925 లో బహుళ అంతస్తులు నిర్మించారు అని తెలుస్తోంది. ఈ నిర్మాణం చేపట్టి దాదాపు 100 సంవత్సరాలు గడిచాయి. నేటికీ ఆ నివాస కట్టడంలో మధ్యతరగతికి చెందిన కుటుంబాలు అద్దెకు ఉంటున్నాయి. ఈ బ్రిటిష్ కాలంనాటి కట్టడం స్టెబిలిటీ సర్టిఫికెట్ ను మచిలీపట్నం నగరపాలక సంస్థ అధికారులకు సమర్పించలేదని సమాచారం. స్టెబిలిటీ సర్టిఫికెట్ లేని కట్టడాలు నగరంలో అక్కడక్కడ కనిపిస్తూనే ఉన్నాయి. వీటిపై నగరపాలక సంస్థ అధికారులు దృష్టి సారించాలి.అలానే ఫోర్ట్ రోడ్ లోని బాల సాయి డిగ్రీ కాలేజ్ పక్కన పురాతన బహుళ అంతస్తు కట్టడం ఉంది. దీనిలో కూడా నివాసం ఉంటున్నారు. నివాసంకు పనికిరాని అతి పురాతన కట్టడాలలో ప్రజలు నివాసం ఉండకుండా అధికారులు చూడాలి. ఎందుకంటే అతి పురాతన కట్టడాలలో స్లాబ్ పెచ్చులు, పెచ్చులుగా ఊడి పడతాయి. ప్రమాదవశాత్తు నివాసం ఉన్న వారిపై పడితే కొన్ని సందర్భాల్లో ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. వర్షాలు అధికంగా పడినప్పుడు స్వల్పంగా భూమి కనిపించినప్పుడు భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల లో అక్కడక్కడ బిల్డింగులు కూలిపోయి ప్రాణ నష్టం జరగడం మనం చూస్తూనే ఉంటాం. ఇలాంటి బ్రిటిష్ కాలం నాటి కట్టడాలు ప్రమాదం జరగకముందే వాటిని కూలగొట్టి నూతన బిల్డింగులను యజమానులు నిర్మించుకోవాలి. లేదంటే ప్రమాదం ఎప్పుడు, ఎలా సంభవిస్తుందో ఎవరికి తెలియదు ఆస్తి, నష్టం తో పాటు ప్రాణానిష్టం కూడా నివారించుకోవాలి అంటే ఇలాంటి బ్రిటిష్ కాలం నాటి కట్టడాలలో నివాసం ఉండకుండా చూసుకోవాలి. లేదంటే పురాతన కట్టడాల యాజమాన్యాలు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి బ్రిటిష్ కాలం నాటి కట్టడాలను, శిథిలావస్థలో ఉన్న కట్టడాలను యజమానులకు సమాచారం ఇచ్చి వాటిలో నివాసం ఉండకుండా చూడాలి. లేదంటే వాటి స్థానంలో కొత్త వాటిని నిర్మించుకోవాలి. అధికారుల సూచనలను పట్టించుకోని యాజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వాటిని నిర్దాక్షిణ్యంగా అధికారులు కూల్చివేయాలని కోరుతున్నారు. కాగా దీనికి ఉదాహరణగా మచిలీపట్నం జిల్లా రిజిస్టర్ ఆఫీస్ 1928, జిల్లా కలెక్టర్ కార్యాలయం, సాంఘిక సంక్షేమ శాఖ, బిసి శాఖ భవనము ఇలా అనేక కట్టడాలు ఉన్నాయి. సాధారణం గా భవనం ఆయుష్షు 80 సంవత్సరాలు ఉంటుందని లెక్కలు కడతారు.అప్పటికీ భవణానికి పలు మార్లు మరమ్మత్తులు కూడా చేసి ఉంటారు.ఇలాంటి భవనాలు నగరం లో చాలా ఉన్నాయి అని అనుమానం కలుగుతుంది.కనుక నగర పాలక సంస్థ అధికారులు ఇలాంటి భవనాలలో నివాసం ఉంటున్న వారిని నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు**





**చేజర్ల మార్చి 07 (వార్తాప్రభ)** ధాన్యం కొనుగోలు కేంద్రాల గురించి శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేజర్ల మండల తహశీల్దారు బి.మురళి మండల వ్యవసాయ శాఖ అధికారి శశిదర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 10 పిపిసి కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.చేజర్లలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. అలాగే నాణ్యత ప్రమాణాలను రైతులకు వివరించారు. ముందుగా రైతులు విఏఏల వద్ద షెడ్యూలింగ్ చేయించుకో వాలని బిల్లులు ట్యాగ్ అయి ఉన్నాయని మరియు పేమెంట్ కూడా 24 గంటల నుండి 48 గంటల్లో రైతులకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయలలిత గొల్లపల్లి టిడిపి నాయకులు మరియు గొల్లపల్లి 24 ఎల్ కాలువ అద్యక్షులు ఉడత హజరత్తయ్య మండల టిడిపి అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు వావిలేరు నాయకులు మదమంచి ఆంజనేయులు గ్రామ రైతులు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు ఆత్మరక్షణ విద్యపై అవగాహన కలిగి ఉండాలి





**చేజర్ల మార్చి 07 (వార్తాప్రభ)** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలోని మాముదూరు జిల్లా పరిషత్ పాఠశాల నందు జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆదేశానుసారం రూపేష్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ చిత్తూరు వారి ఆధ్వర్యంలో ఆడపిల్లలకు ఆత్మరక్షణ విద్యపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లల మీద జరుగుతున్న అఘాయిత్యాలు నుండి ఆడపిల్లలు తమని తాము ఎలా రక్షించుకోవాలో నేర్పించేదే ఈ సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమం అని ఆడపిల్లలు ఆత్మ రక్షణ కార్యక్రమంలో శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని అలవర్చుకుంటా రని ప్రతి సమస్యని ఒంటరిగా ఏ విధంగా పరిష్కరించు కోవాలో ఏ విధంగా ఆత్మస్థైర్యంతో జీవితంలో ముందుకు వెళ్లాలో ఏ విధంగా నిరంతరం చదువుకోవాలో 18 ఏళ్ల వచ్చేవరకు చదువు మానేయకుండా నిరంతరం ముందుకు వెళ్లాలని సెల్ ఫోన్లు టాబ్లు చూడటం తగ్గించాలని విద్యార్థులను ప్రోత్సహించేలా ప్రసంగం చేశారు.అలాగే శారీరకంగా మానసికంగా మంచి సాంకేతిక విద్యని అందిస్తున్నామని అదేవిధంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ కార్యక్రమం ద్వారా ఆత్మ రక్షణ నందు మెలుకవలు నేర్చుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చిట్టిబాబు సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలోని యువకులందరూ ఒక ఎంటర్ ప్రెన్యూర్ గా ఎదగాలి

- విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- గోల్డ్ వర్క్ షాప్ ప్రారంభించిన ఎంపి కేశినేని







**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటికో పారిశ్రామిక వేత్త వుండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. నగరంలోని యువకులందరూ ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఎదగాలని పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గంలోని శివాలయం స్ట్రీట్ జెండా సందులో ఎస్.ఆర్.పి గోల్డ్ వర్క్స్ షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కు షాప్ యాజమాని సాయిరాజ్ పాటిల్ తో పాటు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తనయుడు బొండా సిద్దార్థ కూడా పాల్గొన్నారు.గోల్డ్ వర్క్ షాపులో ప్రారంభోత్సవం చేసిన అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) జ్యోతి ప్రజ్వలన చేశారు. ఆ తర్వాత ఎంపి కేశినేని శివనాథ్ కి బంగార నగల తయారీకి అత్యాధునిక యంత్రాలు, నగల రిపేర్లకు వాడే లేజర్ షోల్డరింగ్ గురించి , బంగారం నాణ్యత పరీక్షించే లెటస్ట్ హాల్ మార్క్ మిషన్ గురించి ఎస్.ఆర్.పి గోల్డ్ వర్క్స్ ఎమ్.డి సాయి రాజ్ పాటిల్ వివరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎమ్.ఎస్.ఎమ్.ఈ రంగంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలన్నారు. విజయవాడలో స్మాల్ స్కెల్ ఇండస్ట్రీలను ప్రోత్సహించటానికి ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, సుజనా చౌదరిలతో కలిసి ప్రతి డివిజన్ లో అవగాహన సదస్సులు నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రతి పరిశ్రమలో మారుతున్న కాలానికి అనుగుణంగా లెటెస్ట్ టెక్నాలజీని వాడుకుంటే వ్యాపారంలో అభివృద్ధి సాధించవచ్చునన్నారు. విజయవాడకి ఇటువంటి పరిశ్రమలు ఎన్నో రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పిల్లా సుదర్శనం, డివిజన్ ప్రధాన కార్యదర్శి అమర మురళీ, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, క్లస్టర్ ఇన్చర్జ్ పల్లెట్ల గంగాధర్, తెలుగు విద్యార్థి యువత నాయకుడు దాడి మురళీ, 51వడివిజన్ అధ్యక్షుడు కుంచం దుర్గారావు, టిడిపి నాయకులు పీతా బుజ్జి,పట్నాల హరిబాబు, మహిళ నాయకురాలు మెండు జ్యోతి, అట్లూరి లక్ష్మీలతోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆల్కాట్ జాతీయ దివ్యజ్ఞాన సమాజం సమావేశానికి మచిలీపట్నం సభ్యుని ఎంపిక-ల్కాట్ దివ్యజ్ఞాన సమాజం




**మచిలిపట్నం మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ స్థాయి101వ సమావేశాలు మార్చి 26 నుండి 29 వరకు మద్రాస్ అడయర్ లోని కేంద్ర కార్యాలయంలో జరుగుతుందని, రాష్ట్ర స్థాయి సమావేశాలు మార్చి 21 నుండి 23 వరకు నెల్లూరులో ఏర్పాటు చేయడం జరిగిందని మచిలీపట్నం ఆల్కాట్ దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షులు న్యాయవాదిలంకిశెట్టి బాలాజీ తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం ఈడేపల్లి దివ్యజ్ఞాన సమాజం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి బాలాజీ అధ్యక్షత వహించారు.. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఎందరో మేధావులను రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో సమావేశపరిచి అద్భుతమైన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు బాలాజీ తెలియజేశారు.మద్రాస్ ఆడయార్ లో జాతీయస్థాయిలో జరిగే సమావేశానికి సౌత్ ఇండియా ఫెడరేషన్ తరఫున మచిలీపట్నానికి చెందిన హిందూ కాలేజీ విశ్రాంత అధ్యాపకులు అధ్యాపకులు సవరం వెంకటేశ్వరరావు ఎంపిక కావడం మచిలీపట్నానికి గర్వకారణం అని అన్నారు. 138 సంవత్సరాలు కలిగిన చరిత్ర కలిగిన మచిలీపట్నం దివ్యజ్ఞాన సమాజం గతంలో ఆరుసార్లు రాష్ట్ర స్థాయి సమావేశాలు మచిలీపట్నంలో ఏర్పాటు చేయడం జరిగిందని బాలాజీ తెలియజేశారు. సమాజం గౌరవ అధ్యక్షులు ప్రముఖ ఆడిటర్ అప్పాజీ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు నడిచిన నేల మచిలీపట్నం అని ఈ పుణ్య భూమిలో నీరు భూమి పవిత్రమైందని అన్నారు. ఎందరో మేధావులు 135 సంవత్సరాలుగా మచిలీపట్నం ఆల్కాట్ సమాజాన్ని నడిపిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. రాబోయే రోజుల్లో సమాజంలో మంచిని యువతరానికి అందించడంలో నైతిక విలువలు పెంపొందించడంలో మచిలీపట్నం ఆల్కాట్ దివిజ్ఞాన సమాజం పలు కార్యక్రమాలు రూపొందిస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాజం కార్యదర్శి కొత్తగుండు రమేష్ కోశాధికారి సత్యనారాయణ సీనియర్ సభ్యులు సవరం వెంకటేశ్వరరావు న్యాయవాది గుడిసేవ మురళీధర్, డాక్టర్ ఉడత్తు శ్రీనివాస్ మద్దూరి వరప్రసాద్%ఎ% తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి సమావేశం పోస్టర్లను ఆవిష్కరించారు...

## ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ 15 న ధర్నా



**జగ్గయ్యపేట మార్చి 7 (వార్తప్రభ)**కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇవ్వాలని మంత్రి వర్గ సమావేశంలో చేసిన తీర్మానాన్ని వెంటనే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ సమితి సమావేశం కోదాడ రోడ్డు లోని డిపో సెంటర్ లో ఉన్న సీపీఐ పార్టీ కార్యాలయం "పిల్లలమర్రి భవన్" లో జరిగింది. నియోజకవర్గ సహాయ కార్యదర్శి కె.బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులుపలు తీర్మానాలు చేశారు. గత మంత్రి వర్గ సమావేశంలో నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం తీర్మానాలు చేసి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు వాటిని అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు తో పాటు ఇళ్ళు నిర్మించుకునేందుకు 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.వీటిని వెంటనే అమలు చేయకపోతే రాష్ట్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. దీనిలో భాగంగా ఈనెల 15వ తేదీన జగ్గయ్యపేట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద అర్జీ దారులతో ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో నియోజకవర్గంలోని అర్జీ దారులతో పాటు దేవదాయ భూముల బాధితులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జగ్గయ్యపేట నియోజకవర్గం ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉన్నప్పటి నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా సిపిఐ తరపున పోటీ చేసి గెలుపొందిన అమరజీవి కామ్రేడ్.పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కాంస్య విగ్రహాన్ని డిపో సెంటర్ లోని పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు తీర్మానం చేశారు. అదేవిధంగా దీర్ఘకాలంగా సీపీఐ పట్టణ కార్యదర్శిగా పనిచేసిన దివంగత కామ్రేడ్. మహమ్మద్ మన్సూర్ జ్ఞాపకార్థం స్థూపాన్ని నిర్మించేందుకు తీర్మానం చేశారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ శాఖలను ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్క సభ్యుడు కృషి చేయాలని తీర్మానం చేశారు. సభ్యత్వాలను పెంచాలని, కార్మిక సంఘాలను కూడా బలోపేతం చేసేందుకు కృషి చేయాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, పట్టణ సహాయ కార్యదర్శులు మాశెట్టి రమేష్ బాబు, మహమ్మద్ అసదుల్లా,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కరిసే మధు,సీనియర్ సభ్యులు భోగ్యం నాగులు, వత్సవాయి మండల కార్యదర్శి షేక్ జానీ సభ్యులు మెటికల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టి బి వ్యాధి వ్యాప్తి నియంత్రణకు టి బి రోగుల సహకారం ఎంతో ముఖ్యం

**టి బి వైద్య విభాగం అధికారుల విజ్ఞప్తి**





**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**టి బి వ్యాప్తి నియంత్రణకు టి బి రోగులు సహకారం ఎంతో ముఖ్య మని టి బి వైద్య విభాగం అధికారులు విజ్ఞప్తి చేశారు. వైయస్సార్ (జక్కంపూడి) కాలనీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో శుక్రవారం 8, 9 తరగతి విద్యార్థులకు వరల్డ్ టీ బి డే సందర్భంగా టి బి నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి బి వైద్య విభాగం అధికారులు, సిబ్బంది పైవిధంగా ప్రజలకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. టి బి అంటు వ్యాదేగాని ప్రాణాంతక వ్యాధి కాదని, దాని నియంత్రణకు ప్రభుత్వం వైద్యులతో పాటుగా టి బి వ్యాధిగ్రస్తులు కూడా బాధ్యత వహించాలని టి బి సిబ్బంది పిలుపునిచ్చారు. టీబి వ్యాధి లక్షణాలు, వ్యాధి వ్యాప్తి చెందే విధానం, వ్యాధి యొక్క చికిత్స విధానం, పోషకాహారం గురించి వివరించారు. అలాగే టి బి రోగులకు ఔషధాలతో పాటుగా వారి పోషకాహారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతి నెలా రోగుల బ్యాంకు ఖాతాల్లో రూ 1 వెయ్యి జమ చేస్తోందని వివరించారు. కానీ ప్రతి రోగికి తప్పనిసరి గా జాతీయ బ్యాంకు లో ఖాతా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దినేష్ , తిరుపతమ్మ , లీలా కుమార్ , విజయవాడ కొత్తపేట టీబి యూనిట్ సిబ్బంది సూపర్వైజర్ ఫ్రాన్సిస్, హెల్త్ విజిటర్స్ లలిత కుమారి, రమీజ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగ చౌడేశ్వరి ఊరేగింపు

**జ్యోతి ప్రజ్వలనతో అలుగు సేవ**



**మచిలిపట్నం మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చింత గుంట పాలెం దేవాంగుల పేట నందు శ్రీమత్ చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవములు మార్చి 12వ తేదీ బుధవారం నుండి 15వ తేదీ శనివారం వరకు అంగరంగ వైభవంగా దేవాంగ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు సాయంత్రం ఐదు గంటల 15 నిమిషాలకు చింత గుంట పాలెం శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానమునందు పూజా కార్యక్రమాలు నిర్వహించి కుంకుమ ను ఊరేగింపుగా వెళ్లి కార్యక్రమం నిర్వహించే దంపతులకు దేవాంగ సోదరులు అందించారు. 12వ తేదీ బుధవారం తెల్లవారుజామున కోమా రకం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమై, 13వ తేదీ పౌర్ణమి రోజున రాత్రి 12 గంటల 14 నిమిషాలకు జ్యోతి ప్రజ్వలనతో అలుగు సేవ 15వ తేదీ శనివారం రాత్రి 9 గంటల 15 నిమిషాలకు శ్రీమత్ చౌడేశ్వరి దేవి నగర మహోత్సవము కత్తుల ఊరేగింపు జరుగును. తెలుగు రాష్ట్రాల నుండి అమ్మవారి దర్శనార్థం అనేకమంది భక్తులు విచ్చేస్తారని, 14, 15వ తేదీలలో భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## ఇంటి పన్నులు బకాయిలు పేరుకుపోతే

**ఇంటి మౌలిక సదుపాయాలు తొలిగింపు**
**సెలవు దినాలలో కూడా క్యాష్ కౌంటర్లో అందుబాటులో ఉంటుంది**





**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంటిపన్నులు పేరుకుపోతే ఇంటి మౌలిక సదుపాయాలు తొలిగింపు చర్యలకు వి ఎమ్ సి అధికారులు శ్రీకారం చుట్టారు. సెలవు దినాల్లో కూడా క్యాష్ కౌంటర్లు అందుబాటులో ఉన్నాయని డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన శుక్రవారం తెలిపారు.విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో ఎక్కువ మొత్తంలో పన్నుబకాయలు ఉన్న వారి ఇంటి కుళాయి కనెక్షన్లు, డ్రైనేజీ కనెక్షన్లు శుక్రవారం ఉదయం రెవెన్యూ శాఖ సిబ్బంది తొలగించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన మాట్లాడుతూ వన్ టౌన్, కొత్తపేట, రైల్వే స్టేషన్, గవర్నర్పేట, వాంబే కాలనీ, గాంధీ నగర్, పటమట, కరెన్సీ నగర్ తదితర ప్రాంతాల్లో ఎక్కువ పన్ను బకాయిలు ఉన్నవారి నీటి డ్రైనేజ్ కనెక్షన్లు తొలగించారని తెలిపారు. ప్రజలందరూ పన్నులను సకాలంలో చెల్లించి విజయవాడ నగరాభివృద్ధికి తోడ్పడాలని, ప్రజల సౌకర్యార్థం మార్చి 31, 2025 వరుకు సెలవ దినాలలో కూడా విజయవాడ నగర పాలక సంస్థ అన్ని క్యాష్ కౌంటర్లు ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 వరకు అందుబాటులో ఉన్నాయని. ప్రజలందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. మార్చి 31, 2025 లోపు ఖాళీ స్థలం, ఇంటి, డ్రైనేజ్, నీటి పన్నులు చెల్లించి, అదనపు 2% వడ్డీ పడకుండా చూసుకోవాలని అన్నారు.

# పీ ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లో (ఆర్.పి.ఏ) రోబోటిక్ ప్రాసెస్ ఆటోమిషన్ వర్కుషాప్




**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్)కళాశాలలోని విద్యార్థులకు 2 వారాలు పాటు, ఐ.సి.టి అకాడమీ, హనీ వెల్ వారు యూ. ఐ. పాత్ సంస్థ వారి(ఆర్.పి.ఏ) మీద వర్కుషాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మెన్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ( సి ఎస్ ఈ అలియడ్ అండ్ ఈ సి ఈ ) బ్రాంచ్లోనిఫైనల్ ఇయర్ గర్ల్ స్టూడెంట్స్ పాల్గున్నారు. ఇందులో బాగంగా ఐ.సి.టి ట్రైనర్ పి.కృపా మాట్లాడుతూరోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్ ( ఆర్ పి ఏ) అనేది పునరావృతమయ్యే పనులను ఆటోమేట్ చేయడానికి రోబోట్లనుఉపయోగించే సాఫ్ట్వేర్ టెక్నాలజీ. (ఆర్ పి ఏ) సమయం మరియు డబ్బును ఆదా చేస్తుంది మరియు ఉద్యోగులుమరింత సృజనాత్మక పనిపై దృష్టి పెట్టడానికి వీలు కల్పిస్తుంది. (ఆర్ పి ఏ) అనేది డిజిటల్ రోబోట్లు లేదా బాట్లుఅని కూడా పిలువబడే వర్చువల్ సాఫ్ట్వేర్ రోబోట్లను ఉపయోగించే వ్యాపార ప్రక్రియ ఆటోమేషన్ టెక్నాలజీ, ఇదిమాన్యువల్, సమయం తీసుకునే పని లేదా పనులను నిర్వహించడానికి ఉపయోగపడుతుందనితెలియజేశారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా, ఆలోచనాశక్తి, సృజనాత్మకత కూడా ఉండాల్సినఅవసరం ఎంతో ఉందని కళాశాల యాజమాన్యం వారు తెలిపారు. తమ విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించి,నిపుణులుగా తీర్చిదిద్దడమే వారి ధ్యేయం అని తెలియజేశారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులందరికీ మెటీరియల్మరియు ధృవపత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి సి.ఎ. చిట్టా అమర్ సుధీర్ , ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. శరవణకుమార్, సి.యస్.ఈ ఏఐ. ఎం. ఎల్ విభాగ అధిపతి డాక్టర్ ఎన్.వి మహాలక్ష్మి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం



**ఇబ్రహీంపట్నం, మార్చి 07 (వార్తా ప్రభ ప్రతినిధి):**ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని స్పిరిచ్యువల్ టాబ్లెట్స్ అకడమిక్ సీ ఈ ఓ శ్రీదేవి తెలిపారు.బ్రహ్మర్షి పితామహ పత్రీజీ మార్గదర్శకత్వంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సోసైటీస్ మూమెంట్ అండ్ స్పిరిచ్యువల్ టాబ్లెట్స్ సంయుక్తంగా ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం నాడు ఇబ్రహీంపట్నం ఐశ్వర్య గ్రాండ్ అపార్ట్మెంట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పిరిచ్యువల్ టాబ్లెట్స్ అకడమిక్ సీ ఈ ఓ శ్రీదేవి ధ్యానం , జ్ఞానం ద్వారా ఆలోచనా విధానం మార్చుకుని సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అన్నారు.ఎటువంటి సమస్య నుండి అయిన ముఖ్యంగా నేటి ఆధునిక ప్రపంచంలో ఆర్థిక సమస్యలు,ప్రాపంచిక సమస్యలు ,సాంఘిక సమస్యలు నుండి ధ్యానం చేసి తెలుసుకున్న జ్ఞానం ఆచరణలో పెట్టటం వలన అనుభవ జ్ఞానంగా చేసుకుని సులభంగా విజయం సాధించి వచ్చిన తెలిపారు. ధ్యానం ,జ్ఞానం యొక్క ఆవశ్యకతను తెలియచేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ పరిపాలనా విభాగ మహిళా సిబ్బందిని సత్కరించిన అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత



**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు శుక్రవారం అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ కార్యాలయంలోని విదులు నిర్వహించే పరిపాలనా విభాగ మహిళా సిబ్బందిని చీరను బహుమతిగా అందిస్తూ సత్కరించి అభినంధనలు తెలిపినారు.ఈ సందర్భంగా అడ్మిన్ డి.సి.పి. అందరికీ అంతర్జాతీయ "మహిళా దినోత్సవ శుభాకాంక్షలు" తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో సత్తా చాటుతున్నారని, పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, విద్య, ఉద్యోగం, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళల ప్రాతినిధ్యం రోజురోజుకు పెరుగుతుందని, కుటుంబ ఆర్థిక బారాన్ని సైతం స్త్రీ శక్తి మోస్తుందని, స్త్రీలు ఉన్నత శిఖరాలను చేరుకుని పురుషులతో తామేమీ తీసిపోమని చాటిచెబుతూ, ఎన్నెన్నో అధ్భుతాలు సాధించడం స్త్రీ శక్తికి ఇది గర్వకారణమన్నారు. సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకొని కుటుంబం పట్ల అత్యంత శ్రద్ధగా బాధ్యతగా మెలిగేది స్త్రీయే అని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి అవకాశం ఇచ్చిన నగర పోలీసు కమిషనర్ కి ధన్యవాధాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత,ఏ.ఓ. శ్రీమతి సునితా, పరిపాలనా విభాగ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగాధర్ , అసోసియేషన్ సంఘ సభ్యులు శ్రీమతి జి శేషారత్నం , శ్రీమతి జి .కళ్యాణి, శ్రీమతి ఏవీఎన్ఎస్ కళ్యాణి , ఆనంద్ , నగేష్ పెరుమాళ్ , బుచ్చయ్య , ఫ్రాన్సిస్ , శ్రీనివాస్ , మరియు పరిపాలనా విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 5 లక్షల రూపాయల ఎల్ ఓ సి ను బాధితు కుటుంబ సభ్యులకు అందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**వత్సవాయి మార్చి 7 (వార్తప్రభ)**మండలం, గంగవల్లి గ్రామానికి చెందిన బండ్ల వంశీ గత కొంతకాలంగా బోన్ క్యాన్సర్ తో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో చేర్పించారు. చికిత్స చేయించుకోవడానికి సరిపడా డబ్బులు లేకపోవడంతో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సిఫార్సు లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి అప్లై చేయగా సీఎం సహాయ నిధి నుండి నుండి మంజూరైన 5 లక్షల రూపాయల ఎల్.ఓ.సి ను ఎమ్మెల్యే తాతయ్య బాధితుని తండ్రిగారైన సంతోషం కి అందించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను గౌరవించు



కంటిలోని కాంతులు
ఇంటిలోని వనితలు
వారుంటే మోదము
వర్ధిల్లును గృహములు
అభివృద్ధికి బాటలు
గుబాళించు తోటలు
లోకంలో మహిళలు
నాకంలో దేవతలు
త్యాగానికి గురుతులు
వెలిగే క్రొవ్వొత్తులు
వారి నోట మాటలు
జీవజలపు ఊటలు
స్త్రీ మూర్తుల మనసులు
నాజూకు అద్దములు
జాగ్రత్త! అవసరము
లేక అగును ముక్కలు
ఇంతులుండు స్థలాన
దేవతలు నడయాడు
మహిళలు లేని ఇల్లు
అగునోయ్! వల్లకాడు
స్త్రీలను గౌరవించు!
హక్కులను రక్షించు!
వారి అభివృద్ధికిల
ఒక్కింత ఆశించు!

–గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు

## జనసేన 12వ ఆవిర్భావ సభ విజయవంతం చేయండి



**కలువాయి మార్చి 07 (వార్తాప్రభ)**పిఠాపురంలో చిత్రాడ లో జరగబోయే మార్చి 14వ తేదీ ఆవిర్భావ దినోత్సవం ఒక గొప్ప పండగ వాతావరణంలో నిర్వహించేలా జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టనున్న 12వ ఆవిర్భావ సభ విజయవంతం చేసేందుకు కలువాయి బస్టాండ్ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లో జిల్లా కార్యదర్శి చమ్మండి రాధమ్మ వెంకటగిరి పట్టణ అధ్యక్షులు అనిల్ రామారావు ఉపాధ్యక్షుడు కోన రవిశంకర్ నియోజవర్గ నాయకులు జంపాల ప్రకాష్ అంజూరి చిరంజీవిలు వెంకటేశ్వ రరావు ఎద్దుల రామ్మోహన్ పవన్ కుమార్ తోకల ప్రవళిక నరేష్ రామ్ కిషోర్ వెంకటపతి జనసేన నాయకులు జనసైని కులు తదితరులు పాల్గొన్నారు.

# విఎంసి డైరీ ఆవిష్కరించిన నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి





**విజయవాడ పశ్చిమ మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి శుక్రవారం ఉదయం తమ చాంబర్లో అధికారులతో విజయవాడ నగర పాలక సంస్థ డైరీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఈ డైరీ మున్సిపల్ కార్పొరేషన్ సేవలన్నింటినీ సమగ్రంగా ప్రజలకు అందుబాటులోకి తేవడానికి రూపొందించబడిందని, నగరవాసులకు ఉపయోగపడే అన్ని ముఖ్యమైన సమాచారాన్ని ఇందులో పొందుపరిచారని తెలిపారు. విఎంసీ డైరీ ద్వారా ప్రజలకు మున్సిపల్ సర్వీసుల గురించి పూర్తి సమాచారం అందించారని, శుభ్రత, మౌలిక వసతులు, ఆరోగ్య, మరియు పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన పెంచేందుకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే సురేష్ బాబు, ఎగ్జామినేటర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అసిస్టెంట్ కమిషనర్లు వెంకటేశ్వరరావు, హెలెన్, శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికాసమే అభివృద్ధికి పునాది




**విజయవాడ పశ్చిమ, మార్చి7:(వార్తా ప్రభ ప్రతినిధి)**మానసికంగా పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండటం ద్వారా కోరుకున్న రంగంలో చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షకురాలు వి.శ్రీదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కెబిఎన్ కళాశాల యుజిసి ఉమెన్ స్టడీస్ సెంటర్, ఎన్ ఎస్ ఎస్ విభాగం సంయుక్త నిర్వహణలో కళాశాల దత్తత గ్రామం కొత్తూరు తాడేపల్లి హైస్కూల్ విద్యార్థులకు 'సైకలాజికల్ వెల్ బీయింగ్' అనే అంశం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ పరిశుభ్రత జీవన విధానం కావాలన్నారు. యుక్త వయస్సు ప్రారంభంలో ఉన్న బాలికలు తమ శరీరంలో జరుగుతున్న మార్పులను గుర్తించి, వాటి పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఉత్తమ ఆహారపు అలవాట్లు, చక్కటి నిద్ర మానసిక ఆరోగ్యాన్నిస్తాయన్నారు. అనారోగ్యం అనిపించినప్పుడు తప్పనిసరిగా వైద్యుల సలహాలు తీసుకోవాలని, నాటు వైద్యాలు వికటించే ప్రమాదం ఉందని సూచించారు. ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ సాంబశివరావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనానికి పరిశుభ్రత పునాదిగా నిలుస్తుందన్నారు. మురికి, క్రిములు, ధూళి, వ్యర్థాలు లేకుండా శుభ్రంగా ఉండటం ద్వారా అంటువ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చన్నారు. ఆరోగ్యవంతమైన పౌరులు దేశప్రగతికి కీలకమన్నారు. ఉమెన్ స్టడీస్ సెంటర్ సభ్యురాలు కె.మౌనిక, ఆయుష్ హాస్పటల్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బుడమేరు పతిష్టతకు చర్యలు

**రైతులను ఆదుకుంటాం**

**బుడమేరు గండి ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా**





**ఇబ్రహీంపట్నం,మార్చి 07(వార్తా ప్రభ ప్రతినిధి):**2024లో వచ్చిన బుడమేరు వరదల కారణంగా బుడమేరు డైవర్షన్ ఛానెల్, శాంతి నగర్, ఇబ్రహీంపట్నం మండలం వద్ద గండి పడిన ప్రాంతాన్ని స్థానిక రైతులు మరియు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం పరిశీలించారు. అదేవిధంగా వెలగలేరు వద్ద దెబ్బతిన్న బుడమేరు రెగ్యులేటర్ను, బుడమేరు డైవర్షన్ ఛానెల్ నందు ఉన్న సైఫన్లను తనిఖీ చేసి, వాటి వద్ద ఉన్న సమస్యలను తెలుసుకుని అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీచేశారు.మైలవరం నియోజకవర్గంలో 2024 వరదల వల్ల జరిగిన ఇరిగేషన్ నష్టాల గురించి రైతులతో చర్చించారు కలెక్టర్.ఈ సందర్భంగా బుడమేరు, పులివాగు, కోతుల వాగులకు పడిన గండ్లు మరియు మైనర్ ఇరిగేషన్ చెరువుల గురించి రైతులతో స్వయంగా మాట్లాడారు. సంబంధిత అధికారులు అంచనా వ్యయాలను ప్రభుత్వానికి పరిపాలన అనుమతి కోసం పంపినట్లు తెలిపారు. అనుమతులు రాగానే వెంటనే పనులు ప్రారంభించి, వర్షాకాలం నాటికి ముందే పూర్తిచేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ పనుల కోసం దాదాపు రూ. 100 కోట్లు అంచనాలతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్లు ఇరిగేషన్ అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామమోహన్ రావు (గాంధీ), స్థానిక రైతులు పాల్గొన్నారు.

# సమాజం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి

**విద్యార్థులకు విద్యతో పాటు కమ్యునికేషన్ స్కిల్స్ కూడా ముఖ్యం**

**జన విజ్ఞాన వేదిక డా బ్రహ్మారెడ్డి**




**ఇబ్రహీంపట్నం, మార్చి 07 (వార్తా ప్రభ ప్రతినిధి):**సమాజం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని అదేవిధంగా, విద్యార్థులకు చదువుతో పాటు క్లినికల్ స్కిల్స్ నేర్చుకోడం, కమ్యునికేషన్ స్కిల్స్ కూడా అలవర్చుకోవాలని, అప్పుడే వైద్యులు గా రాణించగలరని జన విజ్ఞాన వేదిక నాయకులు డా. బ్రహ్మారెడ్డి సూచించారు. ఇబ్రహీంపట్నం లోని నిమ్రా దంతవైద్య కళాశాలలో దంత వైద్య విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి జీవితం సవాళ్లతో కుడుకున్నదని, సవాళ్లనుంచి తప్పించుకోకుండా ఎదుర్కొనే లక్షణం, సామర్థ్యాలు అలవర్చుకోవాలన్నారు. జీవితంలో డబ్బు అవసరం గుర్తించాలని, అదే సమయంలో డబ్బు మాత్రమే సర్వస్వం కాదనే విషయాన్ని గుర్తించాలని, ఇతరులకోసం పనిచేయడంలోని ఆనందం మన జీవితాన్ని సుసంపన్నం చేస్తుందని తెలిపారు. మొదటి సంవత్సరం అనాటమీ డిసెక్షన్ ల్యాబ్ లో మరణించిన వారి శరీరాలు మనకి పాఠాలు బోధిస్తాయని, ఎందరో సామాజిక కార్యకర్తలు మరణానంతరం తమ శరీరాలను, అవయవాలను దానం చేస్తున్నారని, అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వృత్తిరీత్యా వైద్యులైన డా. బ్రహ్మారెడ్డి గారు ప్రవృత్తి రీత్యా సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం కోసం కృషి చేస్తున్నారని ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు సురేష్ వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాహిత్య రెడ్డి మరియు అధ్యాపక బృందం డాక్టర్ బ్రహ్మారెడ్డి ను జ్ఞాపిక బహుకరించి, సత్కరించారు.

# విజ్ఞాన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**విజ్ఞాన్ స్కూల్ మహిళా టీచర్లకు సన్మానం**

**స్త్రీలంటే చులకన లేని సమాజం రావాలి**

**- విజ్ఞాన్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి**




**జగ్గయ్యపేట మార్చి 7 (వార్తప్రభ)**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా శుక్రవారం స్థానిక విజ్ఞాన్ విద్యా సంస్థలలో స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి అధ్యక్షతన ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకాశంలో సగంగా ఉన్న మహిళలకు అవకాశాలు కూడా పురుషులతో సమాన స్థాయిలో కల్పించాలని , లింగ వివక్ష లేని సమాజం కావాలని , సమాన పనికి సమాన వేతనం , మహిళలకు చట్ట సభలలో రిజర్వేషన్లు , విద్యావకాశాలు , ఆరోగ్యం మరియు ఉపాధి అవకాశాల ద్వారా మహిళా సాధికారత జరుగుతుందని , నేటికీ ప్రపంచంలో మహిళను చులకనగా , అబలగానే చూస్తున్నారని , అనేక రకాల దాడులు జరుగుతున్నాయని , నిరోధించటానికి పటిష్టమైన చట్టాలు రావాలని, నేడు ఏ రంగంలో చూసిన మగవారితో సమానంగా విమానయాన రంగం , సైన్యం , పోలీసు , వ్యాపారం , రాజకీయం ఇలా ప్రతి రంగం లోనూ మగవారితో సమానంగా పోటీ పడుతున్నారని, ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పుకొనే ఈ రోజులలో కూడా మహిళా ఇంకా వివక్షకు గురవుతూనే ఉందని , గతంతో పోలిస్తే ఈ వివక్ష చాలా వరకు తగ్గినప్పటికీ ఇంకా పూర్తిగా సమసిపోవలసిన అవసరం ఉందని ఆమె తెలియజేసారు. కార్యక్రమంలో స్త్రీ నిర్వర్తించే వివిధ భాధ్యతలను తెలియజేస్తూ వివిధ రూపాలలో విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్బంగా విజ్ఞాన్ స్కూల్ రెండు బ్రాంచిలలో ఉన్న సుమారు 40 మంది మహిళా ఉపాధ్యాయురాళ్లను శాలువాతో సత్కరించారు.

# ప్రాంగణ ఎంపికల్లో ఎస్ఆర్ఎస్వీ విద్యార్థుల ఎంపిక



**విజయవాడ పశ్చిమ,మార్చి 7:(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రముఖ అంతర్జాతీయ విద్యాసంస్థ జి.ఐ.జి స్కూల్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ఎస్.ఆర్.ఎస్.వి బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.కనకదుర్గ తెలిపారు. 2023–25 విద్యాసంవత్సరంలో బీఈడీ చదివిన విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ప్రతిభ కనబరచిన ఎస్.తేజస్వి రూ 3.96 లక్షలు, పి.వి.డి మనీషా రూ 3 లక్షల వార్షిక ప్యాకేజీతో ఎంపికైనట్లు చెప్పారు. కళాశాల కార్యద్శి జి.సతీష్ మాట్లాడుతూ బి.ఈడీ కోర్సుతో పాటు అధునాతన బోధన పద్ధతులు, కమ్యూనికేషన్ స్కిల్స్ లో తమ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కళాశాల కమిటీ అధ్యక్షుడు మహంకాళి మోహనరావు, కోశాధికారి గెల్లి నిరంజన్ తమ విద్యార్థులను అభినందించారు.

## శాసనమండలిలో ఖాళీ అవుతున్న రెండు యాదవ స్థానాలు యాదవులకే కేటాయించాలి

**- అఖిల భారతీయ యాదవ మహాసభ**



**జగ్గయ్యపేట మార్చి 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిలో మార్చి లో ఖాళీ అవుతున్న 5 స్థానాలలో రెండు స్థానాలు (యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి ) యాదవులు ప్రాతినిధ్యం వహిస్తున్నవని, ఆ స్థానాలు తిరిగి యాదవులకే కేటాయించాలని అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పచ్చిపాల నాగేశ్వరరావు యాదవ్ విజ్ఞప్తి చేశారు. స్థానికముగా జరిగిన అఖిల భారతీయ యాదవ మహాసభ, జగ్గయ్యపేట నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అత్యధిక శాతం యాదవులు మద్దతు తెలపడం ఒక ముఖ్య కారణం కాగా, ఆది నుండి బీసీ లలో అత్యదిక జనాభా కలిగిన యాదవులు తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న విషయం పార్టీ నాయకత్వము గుర్తు పెట్టుకోవాలని వారు కోరారు. టిడిపి పార్టీకి తమ యాదవ నాయకులు, సంఘీయులు అందించిన సేవలు, అందిస్తున్న కొత్త, పాత యాదవ నాయకులు ఏంతో మంది శాసనమండలి స్థానం పై ఆశాభావంతో ఉన్నారన్నారు.దామాషా ప్రకారం చట్ట సభల్లో యాదవులకు ఉమ్మడి కృష్ణాలో భాగమైన కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాలో కూటమి పార్టీలు ఎమ్మెల్యే టికెట్ ఎలాగో ఇవ్వ లేదనీ, శాసనమండలిలో ఖాళీ అవుతున్న మా స్థానాలనే పార్టీలో క్రియాశీలకంగా ఉన్న, కూటమి విజయానికి సహకరించిన టిడిపి యాదవ నేతలకు కేటాయించాలని తమ డిమాండ్ సమంజసమని వారు పేర్కొన్నారు. అంతే కాక ప్రత్యేకంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఆప్పటి శాసనమండలి సభ్యులు బచ్చుల అర్జునుడు ఆకస్మిక మరణం తర్వాత జిల్లాలో ఇంకో యాదవునికి అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ మీదా ఖచ్చితంగా ఉందన్నారు..కానీ అప్పుడు అలా జరగలేదన్నారు. కనీసం ఇప్పుడైనా భర్తీ చేయాలనుకుంటున్న 5 ఎమ్మెల్సీ స్థానాలలో యాదవ్ జాతి నుంచి ఉన్న టిడిపి యాదవ నేతలకు ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా నామినేటెడ్ పదవులను ఇచ్చి పార్టీ లో కష్టపడ్డ యాదవులకు న్యాయం చేయవలసినదిగా,యాదవులకు సముచిత స్థానం కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అఖిల భారతీయ యాదవ మహాసభ నియోజకవర్గం అధ్యక్షులు తాడిబోయిన ప్రసాద్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోజగ్గయ్యపేట టౌన్ అధ్యక్షులు మేకా సాంబశివరావు యాదవ్, రాచబండి సత్య శేఖర్, గుమ్మా చంద్రశేఖర్, మెట్టెల ఆంజనేయులు, ఆనంగి శ్రీనివాసరావు యాదవ్ తో పాటు యాదవ నాయకులు పలువురు పాల్గొన్నారు.


## వికాస ద్వారా 8మంది మహిళలకు ఉద్యోగాలు



**అమలాపురం,మార్చి 7 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వికాస ఆధ్వర్యంలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పన దిశగా వికాస ఆధ్వర్యంలో చేపట్టిన జాబ్ మేళాలో ఫాక్స్‌కాన్ ఐఫోన్ మ్యాను ఫ్యాక్చరింగ్ కంపెనీకి 28 మంది,ఇసుజు మోటార్స్ కంపెనీకి 8మంది ఎంపిక కాబడ్డారని వికాస జిల్లా మేనేజర్ జి. రమేష్ తెలిపారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వివిధ ప్రాంతాల నుండి సుమారుగా 120 మంది నిరుద్యోగ మహిళా యువతులు పాల్గొనగా వీరిలో 36 మంది యువతులు ఉద్యోగాలకు ఎంపిక కాబడ్డారని తెలిపారు. వీరందరికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి వారి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందించి నట్లు రమేష్ తెలిపారు.

## టి.డి.ఆర్. బాండ్ల కుంభకోణంపై విచారణ చేపట్టాలి

-శాసనసభలో ప్రశ్నించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** గత వైసీపీ ప్రభుత్వ పాలనలో కాకినాడ నియోజకవర్గం నందు ప్రభుత్వ,ప్రైవేటు భూములపై టీడీఆర్ బాండ్లు మంజూరు చేసి వందల కోట్ల రూపాయలు దోచుకున్న వారి పై చర్యలు తీసుకోవాలని శాసనసభలో శుక్రవారం కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రశ్నించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగరంలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వ మరియు ప్రైవేటు భూములపై టీడీఆర్ బాండ్లు మంజూరు చేయించుకొని వందల కోట్ల రూపాయలను దోచుకున్నాడని, సురేష్ నగర్ మున్సిపల్ పార్కు స్థలం రెండు ఎకరాలపై టి.డి.ఆర్.బాండ్లు మంజూరు చేసి మరల వాటి విలువను భారీగా పెంచి వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని,అదే విధంగా ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నిర్మాణం పేరుతో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ ప్రైవేటు భూమిపై టిడిఆర్ బాండ్లు మంజూరు చేసి సుమారు 500 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నాడని, రిజిస్ట్రార్ సస్పెండ్ చేయడం,కమిషనర్ను బదిలీ చేయడం తప్ప మంజూరు చేసిన టిడిఆర్ బాండ్లను రద్దు చేయడం గాని, చంద్రశేఖర్ రెడ్డి పై గాని ఎటువంటి చర్యలు తీసుకోవడం జరగలేదని,ఇప్పటికైనా టి.డి.ఆర్.బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టి మంజూరు చేసిన బాండ్లను రికవరీ చేసి ప్రజాధనాన్ని దోచుకున్న ద్వారంపూడి పై చర్యలు చేపట్టాలని ప్రశ్నించారు. మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అనేక చోట్ల టీడీఆర్ బాండ్లు పేరుతో కాకినాడ,తణుకు, నెల్లూరు విశాఖపట్నం తదితర ప్రాంతాలలో వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు వందల కోట్ల రూపాయలను దోచుకున్నారని,ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిపై విజిలెన్స్ సిఐడి విచారణ చేపట్టడం జరుగుతుందని త్వరలోనే టిడిఆర్ బాండ్ల కుంభకోణానికి పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మడ ప్రాంతంలో ఎక్సైజ్ దాడులు

● 400 లీటర్ల బెల్లపుఊట ధ్వంసం



**పెడన,మార్చి 7 (వార్తాప్రభ) :** కే పి టి పాలెం గ్రామ పరిధిలోని మడ ప్రాంతంలో శుక్రవారం నాడు ఎక్సయిజ్ పోలీస్ లు దాడులు నిర్వహించారు. ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస చౌదరి ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. ఈ సందర్భంగా పోలాటి తిప్ప ప్రాంతానికి చెందిన కొత్త నాతి రామకృష్ణ ఒడుగు పున్నయ్య నాకు సారా బట్టీ లు నిర్వహిస్తుండగా పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి సుమారు 35 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే సరుకు రవాణాకు ఉపయోగించే నాటు పడవ 400 లీటర్ల పులిసిన బెల్లపు పూటను కూడా స్వాధీనపరచుకున్నారు. బెల్లపు పూటను అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఇద్దరినీ అదుపులో తీసుకుని చిలకలపూడి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ తోపాటు సబ్ ఇన్స్పెక్టర్ రామ శేషయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయానికి 9 గంటల నిరంతర విద్యుత్ ఇవ్వాలని సిపిఐ నేతలు డిమాండ్..



**నూజివీడు,మార్చి 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ ఉన్నతాధికారులు ప్రకటించినట్లు వ్యవసాయానికి 9 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా ఇవ్వడంలేదని రోజుకు ఐదుసార్లు కోతలు విధిస్తున్నారని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సిపిఐ నేతలు నిమ్మగడ్డ నరసింహా, బొప్పుడి రాంబాబు ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం నూజివీడు మండలంలో పలు గ్రామాల్లో పంటల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నరసింహా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో కోతలు లేకుండా 9 గంటలు ఇచ్చి పంటల్ని కాపాడాలని కోరారు. అధిక పెట్టుబడి పెట్టి పంట చేతికొచ్చిన సమయంలో నీరులేక గిడసబారడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పల్లగాని ఏడుకొండలు, నారగాని వెంకటేశ్వరరావు, బిక్షం పాల్గొన్నారు.

# త్వరలో టిడ్కో కాలనీకి రవాణా సౌకర్యం.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● మీకోసం - మీ వెనిగండ్ల పర్యటనలో ఎమ్మెల్యే.. హామాలీల స్థితిగతులను ప్రత్యేకంగా అడిగి తెలుసుకునీ.. సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి పెడతానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రాము

**గుడివాడ,మార్చి 7 (వార్తాప్రభ) :**టిడ్కో కాలనీ సమీప ఎన్టీఆర్ కాలనీ వాసుల రవాణా ఇబ్బందులను తొలగించేలా.. ఆర్టీసీ బస్సు సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం సాయంత్రం గుడివాడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో మీకోసం మీ వెనిగండ్ల పర్యటన నిర్వహించారు. పర్యటనలో భాగంగా బంటుమిల్లి రోడ్డులోని ముఠా కార్మికులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.. ఈ సందర్భంగా హమాలీల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాము.. సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దిష్టి పెడతానని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ముఠా కార్మికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. టిడ్కో కాలనీలో నివాసముంటున్న తమకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామంటూ పలువురు కార్మికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ తక్షణమే స్పందించి ఆర్టీసీ అధికారులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. త్వరలో కాలనీకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తామని కార్మికులకు ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



ప్రజా శ్రేయస్సే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.

# గుడివాడ వాకర్స్ సభ్యులచే అన్నదాన కార్యక్రమం





**గుడివాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన అసోసియేషన్ సభ్యులు తప్పిట సులేమాన్ తల్లి సువార్తమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా స్థానిక ఏలూరు రోడ్ బైపాస్ రోడ్ లోని మమతా వృద్ధాశ్రమం అండ్ స్థానిక రైల్వే కమ్యూనిటీ హాల్ సమీపంలోని రక్షణ సైన్యం క్రిస్టియన్ హాస్టల్‌లో గురువారం రెండుపూట్ల భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి సిహెచ్ నారాయణరెడ్డి, దాత సులేమాన్, అసోసియేషన్ అధ్యక్షులు డి.వి సత్యనారాయణ, ట్రెజరర్ చలువాది వెంకట మోహనరావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ సనకా సుబ్బారావు, వాకర్స్ నాయకులు పామర్తి కేశవరావు, డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్ పామర్తి కేశవరావు, గంట చంద్రశేఖర్, బత్తిన శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, పలువురు వాకర్స్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

**దంత వైద్యులు నవీన్ కు గుడివాడ వాకర్స్ సత్కారం :** జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గుడివాడ. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ప్రముఖ దంత వైద్యనిపుణులు డా॥ చలసాని నవీన్ ను గురువారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్సు అసోసియేషన్ అధ్యక్షులు డి.వి సత్యనారాయణ, మహిళా వాకరన్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎం. దీవెన, కోశాధికారి చలువాది వెంకట మోహనరావు, డిప్యూటీ గవర్నర్ పామర్తి కేశవరావు, సభ్యులు బత్తిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కానూరి శేషు మాధవికి జాతీయ అవార్డు..

**గన్నవరం,మార్చి 7 (వార్తాప్రభ) :** సేవ చేసిన వనిత-సాధిస్తుంది ఘనత అని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ ఎస్ వేణుగోపాలాచారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ వారు నేడు హైదరాబాద్ బిర్లా సైన్స్ సెంటర్ నందు నిర్వహించిన జాతీయ అవార్డుల కార్యక్రమంలో ఇన్స్పైరింగ్ విమెన్ పేరిట జాతీయ అవార్డును గత పది సంవత్సరాలుగా అనాథ వృద్ధులను, బాలలను చేరదీసి వారికి అండగా నిలబడి వారి అభివృద్ధికి విశేష కృషి సలిపిన గన్నవరానికి చెందిన కానూరి శేషు మాధవికి జాతీయ అవార్డును బహుకరించారు. కానూరి శేషు మాధవి 10 సంవత్సరాల క్రిందట ఉంగుటూరు మండలం వెల్దిపాడు గ్రామంలో బి కే ఆర్ వృద్ధాశ్రమాన్ని వృద్ధుల కోసం, గన్నవరంలో అమ్మ చిల్డ్రన్ హోమ్ ను అనాథ బాలబాలికల కోసం స్థాపించి అప్పటి నుండి ఇప్పటివరకు




నిరంతరాయంగా ఆ సంస్థల ద్వారా అనేకమంది అనాధ వృద్ధులకు, బాల బాలికల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ఆమె చేసిన సేవలు ఎంతోమంది వనితలకు స్ఫూర్తిదాయకమైనవని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇలాంటి సేవా మూర్తికి జాతీయ అవార్డు అందజేయడం చాలా సంతోషంగా ఉందని సినీ నటులు సుమన్ అన్నారు. సినీనటి దివ్యవాణి మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితం కాకుండా సేవ భావాలతో సమాజంలో ఉన్న సమస్యల పట్ల అవగాహన పెంచుకుని వాటి పరిష్కార దిశగా ప్రయాణించాలని అందుకు శేషు మాధవి ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కానూరి శేషు మాధవి జీవితం ఎంతమందికి స్ఫూర్తిని కలిగిస్తుందని పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అద్దంకి రాజా అన్నారు.

# పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియ నిర్వహించాలి - కృష్ణా కలెక్టర్ డి.కె. బాలాజీ

**మోపిదేవి: అవనిగడ్డ,మార్చి 7 (వార్తాప్రభ) :** ఎటువంటి తప్పిదాలు, లోపాలకు తావు లేకుండా రీ సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మోపిదేవి మండలంలోని కోసూరువారిపాలెం శివారు ఉత్తర చిరువోలు లంక గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీవో స్వాతితో కలిసి కలెక్టర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న రీ సర్వే ను స్వయంగా పరిశీలించారు. తొలుత గ్రామ సచివాలయంలో స్థానిక అధికారులతో రీ సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.రీ సర్వే ప్రక్రియలోని భూమి నిజనిర్ధారణ (గ్రౌండ్ ట్రూతింగ్) పనులు ఏ మేరకు జరుగుతున్నాయో తనిఖీ చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి భూముల రీ సర్వే విషయమై వారికి గల అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితమైన రికార్డులు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని ఆదేశించారు.ఈ క్రమంలో గ్రామానికి చెందిన కొంతమంది అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్ కు తమ విన్నపాలను విన్నవించుకున్నారు. కోసూరువారిపాలెం గ్రామ పంచాయతీని ప్రత్యేక రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని కోసూరు నాగమల్లేశ్వరరావు కలెక్టర్ ను కోరారు. గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ భవనానికి మరమ్మత్తులు చేయాలని పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ కోసూరు రామాంజనేయులు కలెక్టర్ ను కోరారు. అదేవిధంగా మోపిదేవిలో రైతు



బజార్ ను రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అదే గ్రామానికి చెందిన నాగరాజు అనే రైతు రీ సర్వేలో స్థానిక అధికారుల వలన తనకు అన్యాయం జరిగిందంటూ కలెక్టర్ కు మొరపెట్టుకున్నారు. దీనితో కలెక్టర్ స్వయంగా ఉత్తర చిరువోలు లంక గ్రామ రెవెన్యూ పరిధిలోని నాగరాజు పొలం వద్దకు వెళ్లి రీ సర్వే చేయించారు.భూ రికార్డుల సర్వే ఏడి ఎం జోషిలా, తహసిల్దార్ మేడపాటి శ్రీవిద్య, డిటి తిమ్మన వాణి, ఆర్.ఐ మోపిదేవి శ్రీనివాసరావు, సర్వేయర్లు రామకృష్ణ, హంపి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## హనుమంతులగూడెం గ్రామంలో ఎక్సైజ్ దాడులు



**నూజివీడు,మార్చి 7 (వార్తాప్రభ) :** నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రభుత్వం నూతనముగా ప్రవేశ పెట్టిన నవోదయం 2.0 అనే కార్యక్రమంలో భాగంగా నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కే.వి.యన్. నాగ ప్రభు కుమార్ ఆదేశముల మేరకు అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సి. హేచ్.అజయ్ కుమార్ సింగ్ ఆధ్వర్యములో నూజివీడు మండలం హనుమంతులగూడెం గ్రామములో జరిపిన దాడులలో భుక్యా రాములమ్మను అదుపులోనికి తీసుకోని 10 లీటర్ల నాటు సారాయిని స్వాదిన పరచుకున్నట్లు ఏలూరు జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సి. హేచ్. అజయ్ కుమార్ సింగ్ తెలిపినారు. ఈమెకు సారా సప్లై చేస్తున్న నూజివీడు మండలం సిద్ధార్ధ నగర్ కు చెందిన లకవతు ఎగేసు తండ్రి జయరాం అనే అతని పై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపినారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ పి.యస్.డి.భోగేశ్వర రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి నూజివీడు ముసునూరు చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన నాటు సారాయి తయారుచేసిన అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం సప్లై చేసే వ్యాపారుల పైన మరియు నాటు సారా తయారీ ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యొక్క ఫోన్ నెంబర్ 9440902462 కి సమాచారం తెలియజేసిన వెంటనే చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరములను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

## 19,58,48,840 రూపాయల పనులకు నరేగా సోషల్ ఆడిట్



**విస్సన్నపేట,మార్చి 7 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పనులకు చేసిన పనికి ఇచ్చిన సొమ్ముకు మండల ప్రజాప్రతి కార్యాలయంలో ఆడిట్ నిర్వహించారు. 19,58,48, 840 కోట్ల రూపాయల సొమ్ము ఖర్చు విషయమై ప్రతి రూపాయి లెక్క అడగడం జరిగింది . 10 52 పనులకు161385542 కూలీలు 34463298 రూపాయల మెటీరియల్ ఖర్చు చేయటాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్ బాలాజీ డిస్ట్రిక్ట్ విజిలెన్స్, పిడి రాము, ఏపీ డి పార్థసారథి ఎంపీడీవో చిన్న రాట్నాలు జిల్లా తెలుగు దేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను), తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రాజా, జనసేన పార్టీ మండల అధ్యక్షులు యాసీన్, జివిఆర్ ఏపీవో అనురాధ, టి ఏ ఎస్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడుకోవడంలో దంతవైద్యులు కీలకపాత్ర..



**గుడివాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** గురువారం జాతీయ దందవైద్యుల దినోత్సవం సందర్భంగా కొత్త మున్సిపల్ ఆఫీస్ రోడ్ లో గల డాక్టర్ చలసాని నవీన్‌ని ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ది గుడివాడ మహిళా వాకర్స్అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. దీవెన, సెక్రటరీ, వి. ప్రతిమ, ట్రెజరర్ ఎం. కృష్ణ కుమారి, డిస్టిక్ డిప్యూటీ గవర్నర్ పామర్తి కేశవ, బత్తెన శ్రీనివాస్, జనసేన ఆర్కే, ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, దండమూడి సీతారామస్వామి మొదలగు వారు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. వారికి ప్రెసిడెంట్ దీవెన ధన్యవాదాలు తెలియజేశారు.

## లింగ వివక్షలేని సమాజం వైపు అడుగు వేయాలి





**గుడివాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** మహిళా సాధికారికత స్వతంత్ర నిర్ణయాలను ప్రోత్సహించే దిశగా నేటి సమాజం మహిళలకు మద్దతు యివ్వాలని సాయి ఉషోదయ పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ శ్రీమతి తుమ్మల రత్న తెలియజేసారు. స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విమెన్ డెవలప్ మెంట్ సెంటర్ వారు సదస్సులో లింగ వివక్ష లేని సమాజం వైపు అడుగు వేయడం, సమాన విద్యా, ఉద్యోగ అవకాశాలను కల్పించడం ముఖ్యంగా భద్రతా ఆరోగ్య సంరక్షణను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి చైర్ పర్సన్ డి.విమల కుమారి అధ్యక్షత వహించగా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్, సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు, ఉమెన్ డెవలప్‌మెంట్ సెంటర్ సెక్రటరీ ఎ. దుర్గా భవాని, మహిళా అధ్యాపకులు, విద్యార్ధినీలు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు మహిళా వాకర్స్ సేవలు..



**గుడివాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన మందపాడు నిరాశ్రయుల భవనంలో మహిళా వాకర్స్ ఆధ్వర్యాన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. దీవెన కుమార్తె దివ్యశ్రీ పుట్టినరోజును పురస్కరించుకుని నైట్ షెల్టర్లో నివాసం ఉంటున్న వృద్ధులకు, బియ్యం, కూరగాయలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డి.వి సత్యనారాయణ, దండమూడి సీతారామస్వామి, వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి చలువాది వెంకట మోహనరావు, మహిళా వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి ప్రతిమ, కోశాధికారి కృష్ణకుమారి, నైట్ షెల్టర్ నిర్వాహకులు లంకపల్లి పురుషోత్తం, పలువురు మహిళా వాకర్స్ కార్యవర్గ సభ్యులు లక్ష్మీకుమారి, కె. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ కుమార్తె దివ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు సేవలు అందించడం శుభప్రదమన్నారు.

## దత్తత గ్రామాన్ని సందర్శించిన సి.ఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి



**గుడివాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ఛైర్మన్ నారా భువనేశ్వరి శుక్రవారం కొమరవోలు గ్రామానికి విచ్చేశారు. గ్రామ పొలిమేరల్లో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆధ్వర్యాన ఆమెపై పూలవర్షం కురిపిస్తూ ఆమెపై స్వాగతం పలికారు. స్వర్గీయ ఎన్టీఆర్ బసవతారకం విగ్రహాలకు ఆమె నివాళులర్పించారు. గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆమె మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఆర్టిసి ఛైర్మన్ కొనకొళ్ల నారాయణరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ కార్యాలయం, జింజేరు
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.3/2025 తేది. 07.03.2025.

కృష్ణాజిల్లా, పెడన మండలం, జింజేరు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.12.03.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- చిత్తజల్లు నరసింహారావు
సర్పంచ్
జింజేరు గ్రామ పంచాయితీ

సం/- బాలాజీ
కార్యదర్శి
జింజేరు గ్రామ పంచాయితీ

# ప్రకటన

కృష్ణాజిల్లా బందరు మండలం బుద్దాలపాలెం గ్రామ కాపురస్తుడు కాగిత నెల బాలుడు కుమారుడు కాగిత వీర రాఘవులు (లేటు ) గారికి పెడన సబ్ రిజిస్టర్ గారి ఇలాకా బుద్దాలపాలెం గ్రామమునందుగల డాక్యుమెంట్ నెంబర్ 483/1985 కు చెందిన ఆర్ ఎస్ నంబర్ 188/2లో 0.63 సెంట్లు భూమి కలదు.ది. 14-12-1995 లో కాగిత వీర రాఘవులు గారు మరణించి ఉన్నారు. ఆయన తదనంతరం వారి కుమారుడు కాగిత నాగరాజు గారికి సదరు ఆస్థి సంక్రమించి ఉన్నది. సదరు ఆస్తిని కాగిత నాగరాజు గారు బుద్దాలపాలెం పిఎ సిఎస్ లో రైతు నేస్తం ఋణం కొరకు దరఖాస్తు చేసి ఉన్నారు. ఈ ఆస్తి మీద ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోపు తెలుపగలరు.

కె నాగరాజు
ఫోన్. 9640630053

# రొండి కృష్ణ యాదవ్‌కు ఎమ్మెల్సీ కేటాయించాలి..





**గుడివాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** శాసన మండలి నుండి ఖాళీ అవుతున్న రెండు యాదవులు ఎమ్మెల్సీ స్థానాన్ని వారికే కేటాయించాలని ఎన్టీఆర్ స్టేడియం సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఏలూరురోడ్ లోని శ్రీకృష్ణమందిరంలో శుక్రవారం నియోజకవర్గం యాదవ సంఘ సమావేశం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా వెనుకబడిన సంక్షేమ రిటైర్డ్ అధికారి కొలుసు లాలాలజపతిరాయ్, సీనియర్ పాత్రికేయులు వీర్ల శ్రీరామ్ యాదవ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘ నేతలు మాట్లాడుతూ యాదవుల ఎమ్మెల్సీలయిన యనమల రామకృష్ణులు, జంగా కృష్ణమూర్తిల శాసనమండలి సభ్యత్వం కాలపరిమితి పూర్తయిందని వారి బదులుగా యాదవ సామాజిక వర్గానికి చెందిన ఇరువురు నేతలు ఎమ్మెల్సీ కేటాయించాలన్నారు. ఈ క్రమంలో రొండికృష్ణయ్య యాదవ్‌కు ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలని యాదవ సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు కఠారి రామ్‌కుమార్, కొలుసు శ్రీనివాసరావు, మెరుగుమాల బ్రహ్మయ్య, లోయ ఈశ్వరరావు, మెరుగుమాల శివరామకృష్ణ, వీర్ల వెంకటేశ్వరరావు, అంగడాల సతీష్, లోయ ప్రసాద్, కొలుసు రవి, కొలుసు శివ, కొలుసు గణపతిరావు, దిమ్మిటి శ్రీను, లోయ నాని, లోయ వెంకటేశ్వరరావు, పెద్దిబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**పెడన,మార్చి 7 (వార్తాప్రభ) :** జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సందర్భంగా పెడన మండలం చెన్నూరు గ్రామంలో శుక్రవారం నాడు మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. గ్రామంలోని మహిళలతోపాటు అంగన్వాడీ టీచర్లు కూడా ఈ పోటీల్లో పాల్గొన్నారు. గత మూడు రోజులుగా రోజుకో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన టు కె రన్ లో పాల్గొన్నారు. అలాగే మ్యూజికల్ చైర్స్ తో పాటు ఇతర ఆటలు పోటీలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పార్వతి గీత కుమారి సుజాత విజయలక్ష్మి రజని తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి



**పెడన ,మార్చి 7 (వార్తాప్రభ) :** విద్యార్థి విద్యార్థినీలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పూర్వ విద్యార్థి ఇంటర్మీడియట్ విద్య జిల్లా విశ్రాంత అధికారి మట్టా రాధాకృష్ణమూర్తి ఆకాంక్షించారు.పట్టణం లోని బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ స్కౌట్ విద్యార్థులకు 10 వేల రూపాయలు ఖరీదు చేసే యూనిఫామ్ హెచ్ఎం అద్దంకి అశోక్ కుమార్ చేతుల మీదుగా రాధాకృష్ణమూర్తి శుక్రవారం పంపిణీ చేశారు చదువుకున్న స్కూలును మరవక గుర్తుంచుకొని హైస్కూల్ అభివృద్ధికి పాటుపడుతున్న పూర్వ విద్యార్థి మట్ట రాధాకృష్ణమూర్తి అభినందనీయుడని హెచ్ఎం తో పాటు అధ్యాపక సిబ్బంది ప్రశంసించారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి పరీక్షలకై ఎలక్ట్రానిక్ పరికరాలు



**నందిగామ,మార్చి 7 (వార్తాప్రభ) :** కంటి సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిరగలేక అవస్థలు పడుతున్న ప్రజల కోసం స్థానిక దేవినేని వెంకటరమణ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నందు కంటి పరీక్షల నిమిత్తం ఎలక్ట్రానిక్ పరికరాలు అందుబాటులో ఉన్నవని హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరు నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నాగేశ్వరావు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి నందు రోజుకు 60,70 మంది కంటి వ్యాధిగ్రస్తులు రావడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాలతో స్థానిక వైద్యుల సహకారాలతో కంటి పరీక్షల నిమిత్తం ఆధునిక ఎలక్ట్రానిక్ పరిక రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని నందిగామ పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవలసినదిగా నాగేశ్వరరావు కోరారు.

# గొల్లపల్లి హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవము




**నూజివీడు/గొల్లపల్లి,మార్చి 7 (వార్తాప్రభ) :** శ్రీ అన్నే రామ కృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవము వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుని పి.రాధికారాణి మరియు మహిళా ఉపాధ్యాయునులు జల్లులక్ష్మి, మల్లేశ్వరి, కృష్ణ వేణి, కోటేశ్వరమ్మ, సౌజన్య, మనోహరం, విజయలక్ష్మి, రాధికారాణి, లక్ష్మీ ప్రసన్న తదితరులను ఘనంగా సత్కరించారు. ప్రధానోఫా ధ్యాయుని రాధికారాణి మాట్లాడుతూ మహిళలు అయిన మమ్ములను అందరినీ సన్మానించి, గౌరవించిన మిమ్ములను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. ఇంత మంచి కార్యక్రమము ప్రతి సంవత్సరము క్రమంగా తప్పకుండా మహిళా దినోత్సవము నిర్వహిస్తున్న మిమ్ములను అందరినీ ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. పురుష ఉపాధ్యాయులు మోహన్ రావు, రవీంద్ర, విఠల్ బాబు, బాలు, సాకా రవి, నాన్ టీచింగ్ సిబ్బంది రంగారావు, నారాయణ పాల్గొని కార్యక్రమము నిర్వహించడం జరిగినది.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- జిల్లా, రాష్ట్ర మహిళా సోదరీ మణులకు మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు,మార్చి 7 (వార్తాప్రభ) :** ఈనెల 08 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగునని, రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు, ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా నూజివీడు మంత్రి క్యాంపు ఆఫీసు నందు ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించబడును ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో గల 4 మండలాల్లో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ ఉద్యోగ విధుల్లో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ మహిళా ఉద్యోగులను,మరియు వివిధ రంగాల్లో తనదైన ప్రతిభ కనబర్చిన మహిళలకు ఘనంగా సత్కరించబడునని మంత్రి పేర్కొన్నారు, ఈ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనవలసినదిగా మంత్రి కొలుసు పార్థసారధి పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతిఒక్కరూ మహిళలను గౌరవించడం, ప్రోత్సహించడం ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందని, మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంటున్నారని, రాబోయే కాలంలో మరింత సాధికారత సాధించవలసిన ఆవశ్యకత ఉందని మంత్రి తెలియజేశారు, నేడు అనేక రంగాల్లో అవకాశాలు ఉన్నాయని కొత్త కోణంలో ఆలోచించి అటువైపుగా అడుగులు వేస్తూ నూతన మార్గాలు ఏర్పాటు చేయాలని మంత్రి అన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వరుని దర్శించుకున్న కలెక్టర్ డి.కె. బాలాజీ





**మోపిదేవి: అవనిగడ్డ,మార్చి 7 (వార్తాప్రభ) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కే.బాలాజీ దర్శించుకున్నారు.ఆలయ అధికారులు ఆయనకు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు.తొలుత స్వామివారి నాగ పుట్టలో పాలు పోసి మొక్కు బడులు చెల్లించుకున్నారు.అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్ బాలాజీ కి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందించారు.తదుపరి స్వామివారి అన్నప్రసాద వితరణ సత్రంలో కలేక్టర్ డి.కె.బాలాజీ అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# టాటా లైఫ్ ఇన్సూరెన్స్ నూతన శాఖ ప్రారంభం



**అమలాపురం, మార్చి 7 (వార్తాప్రభ) :** ప్రతీ ఒక్కరూ తన కుటుంబానికి రక్షణ కల్పించుకోవాల్సిన బాధ్యత ఉందని, ప్రతీ ఒక్కరూ లైఫ్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని టాటా ఏఐఏ హెడ్ అఫ్ ది ఏజెన్సీ సీతా కాంత్ మహాపాత్ర పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం గోఖలేసెంటర్, ఫ్యాషన్ ఫ్యాక్టరీ పైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన శాఖను ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐఆర్‌డిఎ మార్గదర్శికాలు ప్రకారం ప్రతీ భారతీయ పౌరులు 2047 కి ఇన్సూరెన్స్ పొంది ఉండాలి అనే ఆకాంక్ష తో ఆంధ్రప్రదేశ్ లో మరెన్నో బ్రాంచ్‌లు ఏర్పాటు చేయడానికి టాటా ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆంధ్రప్రదేశ్ హెడ్ కొల్లిపర ప్రసాద్, అమలాపురం టాటా బ్రాంచ్ మేనేజర్ వై.దుర్గా ప్రసాదరావు, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సైనాల నిశాంత్ లతో పాటు స్టేట్ లీడర్స్, అడ్వైసర్‌లు తదిరతులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి కోసమే మేము - రషీదా బేగం షేక్ (కువైట్)






**మచిలీపట్నం,మార్చి 7 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఉమెన్స్ త్రైవ్ ఏపీ ఫౌండేషన్ ద్వారా నిర్వహించారు. మహిళల ఆర్థిక, సాంఘిక, ఆరోగ్య, విద్యాభివృద్ధికి సహాయపడటమే లక్ష్యంగా ఉమెన్స్ ఏపీ ఫౌండేషన్ అంకితభావంతో పనిచేస్తుంది. ఈ ఫౌండేషన్కు కువైట్ లో ఉంటున్న రషీదా బేగం షేక్ స్వయస్థాపక అధ్యక్షురాలిగా ఉంటూ మహిళల కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళల సంక్షేమాన్ని ప్రోత్సహిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఆన్లైన్ కోర్సులు, ప్రాక్టికల్ వర్క్ షాప్స్, సొంత ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగుతున్న సంస్థ ఇది. ఎన్ఆర్ఐ లు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కోసం ప్రోత్సాహక బహుమతులు ప్రకటించారు. గంగాధర్ (యూఎస్ఏ), కావూరు లక్ష్మీ వరప్రసాద్ (యూఎస్ఏ), అక్కిలి నాగేంద్రబాబు (కువైట్), రషీదా బేగం షేక్ (కువైట్) లు బహుమతులు ప్రకటించిన వారిలో ఉన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో 'ది బెస్ట్ లైఫ్ స్టోరీ' అవార్డును జయమ్మ గెలుచుకున్నారు. వీరి జీవిత ప్రస్థానం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ఈ సంస్థను స్థాపించిన రచయిత బేగం షేక్ కు అన్ని విధాలా తోడుగా ఉంటూ సంస్థ అభివృద్ధికి అహోరహం శ్రమిస్తున్న వారిలో రాధా వడ్లమూడి, అశ్విని రెడ్డి, ఎన్నారైలు గంగాధర్, కావూరు లక్ష్మీ వరప్రసాద్, అక్కిలి నాగేంద్రబాబు, వనిత, ప్రసన్న లక్ష్మీదేవి, మహి నూర్, హినాషి రోల్, గాదిరాజు శివరాజు (ఎన్ఆర్ఐ), ఆశిష్, అమిత్, ఈగల శ్రీనివాసరావు, ప్రభుత్వ జ్యోతి, నాగ మల్లికా, అరుణ కుమారి, జయమ్మ (మహిళా మండలి), సుమ అట్లూరి, బర్ల సుజాత (పలాస), పోలిశెట్టి సుబ్బలక్ష్మి, నెల్లూరు పద్మ, గుంటూరు కుమారి మూల, గుడివాడ నాగలక్ష్మి, హరిలత ఎన్నారై, రహయా తునిస్సా, అర్జున్ రెడ్డి, అలివేలు, శిల్పలత, రాధిక (యూకే), రేఖ చంద్రగిరి, రజిని హ్యూమన్ రైట్స్, మస్తాన్ హ్యూమన్ రైట్స్ తదితరులు ముఖ్యులుగా ఉన్నారు. వీరందరూ రాష్ట్ర మహిళల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా రషీత బేగం షేక్ మాట్లాడుతూ ఉచిత ఆన్లైన్ కోర్సులు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాల కోసం ట్రైనింగ్, వైద్య శిబిరాలు, ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. స్వయం ఉపాధి ప్రోత్సాహం, చిన్న స్థాయి వ్యాపారులకు మార్గదర్శకత్వం, ఊరూరా ప్రచారం, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉమెన్స్ త్రైవ్ ఏపీ ఫౌండేషన్ మహిళల ప్రగతికి అంకితమైన ఉద్యమం అని రషీదా బేగం షేక్ అన్నారు.

# బుడమేరు రెగ్యులేటర్ గేట్లు పరిశీలించిన కలెక్టర్ డా.జి.లక్ష్మీశ





**జి.కొండూరు,మార్చి 7 (వార్తాప్రభ) :** మండలంలోని వెలగలేరు వద్ద దెబ్బతిన్న బుడమేరు హెడ్ రెగ్యులేటర్ గేట్లు ను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఇరిగేషన్ శాఖ అధికారులు రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.బుడమేరు డైవర్షన్ ఛానెల్ కు ఉన్న సైఫన్లను తనిఖీ చేసి,అక్కడ తలెత్తిన సమస్యలను తెలుసుకున్నారు.వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. 2024 ఆగస్టు సెప్టెంబర్ లలో వచ్చిన వరదల కారణంగా జరిగిన నష్టాల గురించి రైతులతో చర్చించారు.బుడమేరు, పులివాగు, కోతుల వాగులకు పడిన గండ్లు మరియు మైనర్ ఇరిగేషన్ చెరువులకు పడిన గండ్లు గురించి ఆరా తీశారు.సంబంధిత అధికారులు వాగులు,ఇరిగేషన్ చెరువులకు ఎక్కడెక్కడ గండ్లు పడ్డాయి ఎంత మేర నష్టం వాటిల్లిందో కలెక్టర్ కు వివరించారు.ఇప్పటికే అంచనా వ్యయాలను ప్రభుత్వానికి పరిపాలన అనుమతి కోసం పంపినట్లు తెలిపారు. అనుమతులు రాగానే వెంటనే పనులు ప్రారంభించి, వర్షాకాలం నాటికి ముందే పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ పనుల కోసం దాదాపు రూ. 100 కోట్లు అంచనాలతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్లు ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు.అంతకు ముందు శాంతి నగర్, ఇబ్రహీంపట్నం మండలం వద్ద గండి పడిన ప్రాంతాన్ని స్థానిక రైతులు మరియు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పరిశీలించారు.కలెక్టర్ వెంట స్థానిక తహశీల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# మహిళలను గౌరవించడం మన బాధ్యత

- క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ధైర్యాన్నిస్తాయి డిటిసి ఎ మోహన్





**విజయవాడ,మార్చి 7 (వార్తాప్రభ) :** నిత్యం ఒత్తులతో సతమతమవుతున్న మహిళలు క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందుతారని ఉల్లాసంతో పాటు మానసిక ధైర్యాన్ని ఇచ్చే విధంగా క్రీడలు తోడ్పడతాయని డిటిసి ఎ మోహన్ అన్నారు. స్థానిక బందరు రోడ్డు లోని డీటీసీ కార్యాలయంలో శుక్రవారం సాయంకాలంనాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను శాఖ ఉద్యోగినిలతో కేక్ కటింగ్ చేయించి ఆటపాటలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంనకు జిల్లా డీటీసీ ఎ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా రవాణా శాఖలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులతో ప్రభుత్వ నర్సింగ్ మహిళ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీదేవి జడ్జిగా వ్యవహరించి ఆటల పోటీలను నిర్వహించారు. సందర్భంగా డిటిసి ఎ మోహన్ మాట్లాడుతూ ఒకపక్క కుటుంబంతో మరోపక్క ఉద్యోగంతో అలుపు లేకుండా బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళలు క్రీడలో పాల్గొని మనోధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని పొందే విధంగా ఉండాలన్నారు. నేడు మహిళలు విద్య, రాజకీయాలు, మీడియా, కళలు, సంస్కృతి, సేవా విభాగాలు, విజ్ఞాన, సాంకేతిక రంగాలు వంటి అన్ని రంగాలలో మహిళలు ముందుంటున్నారని దేశ రాజకీయాల్లో కూడా ఉన్నతమైన పదవులను చేపట్టారని, మహిళల్లో ఉన్న ఆత్మ విశ్వాసమే వాళ్ళ యొక్క విజయాలకు కారణాలని డిటిసి అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా అవకాశాలు పొందేస్థాయికి రావడం, మహిళలల్లో ఉన్న ఆత్మ విశ్వాసమే కారణమని ఆయన పేర్కొన్నారు. మహిళలను గౌరవించేవిధంగా ప్రతిఒక్కరు నడవాలన్నారు. మహిళలను గౌరవించడం అంటే మన దేశ సంస్కృతిని గౌరవించుకోనట్లేనని డిటిసి అన్నారు. రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం రాజుబాబు మాట్లాడుతూ మహిళలు ఇల్లకె పరిమితం కాకుండా నేడు అన్ని రంగాల్లోనూ మందుంటున్నారన్నారు. ఒకవైపు ఇళ్లను, పిల్లలను కుటుంబానికి చూసుకొంటూ మరొక్క వైపు ఉద్యోగినిగా, అధికారిణిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి మెప్పించడం ఒక స్త్రీ కే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు రాజుబాబు తెలియజేసారు. ఆటల్లో గెలుపొందిన విజేతలకు డిటిసి మోహన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్టీఓ ఆర్ ప్రవీణ్, వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు సత్యనారాయణ, అబ్దుల్ సత్తార్, చంద్రకళ, జి ఉష సుందరి, ,మహిళా ఉద్యోగినిలు భవాని, అరుణ,, దివ్య, భాగ్యం, భావన, సుమ, రమాదేవి, సరస్వతి పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188